# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 176 | హైదరాబాద్ | శుక్రవారం 02-01-2026 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

ఆపరేషన్ సిందూర్ తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది: రాజ్ నాథ్ సింగ్

## మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ

# రాళ్లతో కొట్టి చంపుతారు



11లో

- రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదాన్ని రెచ్చగొడుతున్నారన్న రేవంత్
- గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ
- కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్
- 'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం
- జలవివాదాల అంశంపై కాంగ్రెస్ ముఖ్య నేతలతో సీఎం ఉన్నత స్థాయి సమావేశం



11లో

## హైదరాబాద్‌లో ప్రశాంతంగా

# 2026 వేడుకలు..

- ప్రమాదాలు లేకుండా ముగిసిన హైదరాబాద్ న్యూ ఇయర్ వేడుకలు
- ఫలించిన పోలీసుల పటిష్ఠ బందోబస్తు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు
- ప్రజల సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపిన కమిషనర్ సజ్జనార్
- డిసెంబర్ నుంచే కఠిన చర్యలు తీసుకోవడంతో మంచి ఫలితం



11లో

## 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం..

- డిసెంబరు 27న రికార్డు స్థాయిలో విక్రయాలు
- 2025లో రికార్డు స్థాయిలో శ్రీవారి లడ్డూల విక్రయాలు
- మొత్తం 13.52 కోట్ల లడ్డూలను విక్రయించిన టీటీడీ
- 2024తో పోలిస్తే 1.37 కోట్ల లడ్డూలు అదనం
- భక్తుల రద్దీ, నాణ్యతపై నమ్మకమే అమ్మకాలు పెరగడానికి కారణం

## కుట్రదారుల ముసుగులు

# తొలగిపోయాయి

### యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్



11లో

- మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వంపై షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు
- అవినీతి, స్వార్థంతో దేశాన్ని చీకట్లోకి నెడుతున్నారని విమర్శ
- దేశాన్ని కాపాడేందుకు ప్రజలంతా ఏకం కావాలని పిలుపు
- ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ఆవేదన
- కొత్త ఏడాదిలో నిర్ణయాత్మక ఫలితం చూస్తామని ధీమా

## తెలంగాణలో రికార్డు స్థాయిలో

# మద్యం విక్రయాలు



11లో

- డిసెంబర్ చివరి మూడు రోజుల్లో రూ.1.000 కోట్ల మద్యం విక్రయాలు
- చివరి మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు
- డిసెంబర్ 30న రూ.520 కోట్ల అమ్మకాలు

## ప్రశ్నార్థకంగా మిగిలిపోయిన

# నానుడి వైద్యో నారాయణో హరి..

"వైద్యం ఒక మహత్తర కార్యక్రమం.. వైద్యులు భగవంతుడితో సమానం.. వైద్యశాఖ అనేది ఒక ప్రత్యేకతను సంతరించుకున్న శాఖ.. ఆ బ్రహ్మ ప్రాణం పోసి జన్మను ఇస్తే.. వైద్యులు మరు జన్మను ఇస్తారు.. వైద్యో నారాయణో హరి అనే నానుడి ఇప్పుడు బూజుపట్టిపోయింది.. ప్రభుత్వ వైద్యానికి గ్రహణం పట్టింది.. చికిత్సకు వీలుకాని రోగం చుట్టుకుంది.. అవినీతి, లంచగొండితనం అనే వైరస్ వైద్య శాఖకు అంటుకుంది.. దీంతో ప్రజారోగ్యం అటకెక్కేసింది.. సామాన్య, పేద ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయింది.. ఈ వరస మారాలని పోరాటం చేస్తోంది ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




12లో




## 2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

- ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన
- తిరిగి ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు
- విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన
- రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ
- ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు
- 'సూపర్ సిక్స్' హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం

11లో

భారత శక్తి
VOICE OF INDIAN

# వడివడిగా టాప్ 3 అడుగులు..

భారత్ 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. 8.2 శాతం వృద్ధి రేటుతో ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందిన భారత్.. 2030 నాటికి జర్మనీని సైతం వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయ వినియోగం, ప్రభుత్వ సంస్కరణలే ఈ చారిత్రక విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయని నిపుణులు చెబుతున్నారు.ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంపై భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. తన అద్భుతమైన వృద్ధి పథంతో జపాన్‌ను వెనక్కి నెట్టి.. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేస్తూ.. దేశ ఆర్థిక బలం 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు అమెరికా, చైనా, జర్మనీ తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు.. మూడో స్థానంలో ఉన్న జర్మనీని వెనక్కి నెట్టేందుకు భారత్ ఉవ్విళ్లూరుతోంది.ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అమెరికా అగ్ర స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో చైనా ఉంది. తాజాగా జపాన్‌ను అధిగమించిన భారత్ నాలుగో స్థానానికి చేరుకుని.. ఇక మూడో స్థానంలో ఉన్న జర్మనీకి గట్టి పోటీనిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో భారత్ 8.2 శాతం అద్భుతమైన వృద్ధిని సాధించింది. అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితులు ఉన్నప్పటికీ.. దేశీయంగా ప్రైవేట్ వినియోగం భారీగా పెరగడం, పటిష్టమైన ఆర్థిక సంస్కరణల వల్ల ఈ విజయం సాధ్యమైందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఇదే వేగాన్ని కొనసాగిస్తే.. రాబోయే 2.5 నుంచి 3 ఏళ్లలోనే జర్మనీని వెనక్కి నెట్టి.. 2030 నాటికి 7.3 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించడం ఖాయమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. అంతర్జాతీయ సంస్థలైన వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్, మూడీస్ కూడా భారత ఆర్థిక వృద్ధిపై ప్రశంసలు కురిపించాయి.ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉండటం, నిరుద్యోగిత శాతం తగ్గడం, ఎగుమతులు భారీగా పెరగడం వంటి అంశాలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయి. రాబోయే నాలుగేళ్లలో అంటే 2030 నాటికి భారత్ 7.3 ట్రిలియన్ డాలర్ల ఎకానమితో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఎకానమిగా ఎదుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ వేగవంతమైన పురోగతి అమెరికా, చైనా వంటి దేశాల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. భారత్ జీడీపీ పెరుగుదల రేటు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండటం ఈ మార్పుకు కారణం.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'స్థిరంగా లేని' డెడ్ ఎకానమీ అని విమర్శించారు. ట్రంప్ వ్యాఖ్యలకు మన దేశంలోని విపక్ష నేతలు వంత పాడారు. అయిత ఎవరేమన్నా.. దేశ ఆర్థిక పురోగతి మాత్రం ఆగడం లేదు. వేగంగా దూసుకుపోతోంది.భారత ఆర్థిక బలోపేతాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో అమెరికా అధిక టారిఫ్‌లు విధించింది. ఇది రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల్లో పెరిగిన ఉద్రిక్తతలకు సూచిక. చైనా కూడా అంతర్గత సమస్యలు, సరిహద్దు విషయాల్లో భారత్‌ను రెచ్చగొడుతోంది. పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను ఉత్తేజపరచడం ఈ వ్యూహంలో భాగమే.భారత ప్రభుత్వం రక్షణ, ఆర్థిక రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెంచుతోంది. స్వయం సమృద్ధి, ఆధునికీకరణ కార్యక్రమాలు దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచ శక్తులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. భారత్ పొరుగు దేశాల్లో ప్రభావం పెంచుకునేందుకు కృషి చేస్తున్నారు.అమెరికా, చైనా భారత ఆర్థిక ఆవిష్కరణలను సహించలేకపోతున్నాయి. పొరుగు దేశాలపై పన్నులు, రాజకీయ ఒత్తిడి ద్వారా భారత్‌ను అడ్డుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయినప్పటికీ భారత్ అడుగులు ఆపకుండా ముందుకు సాగుతోంది. 2030 నాటి మూడో స్థానం ఈ పోరాటంలో విజయానికి చిహ్నం.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో.. దేశ స్వాతంత్ర్య శతాబ్ది వేడుకల నాటికి ఎగువ మధ్య ఆదాయ దేశంగా ఎదగాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో బలమైన నిర్మాణాత్మక సంస్కరణలు, సామాజిక పురోగతి దిశగా భారత్ అడుగులు వేస్తోంది. ఇక భారత్ ఇకపై కేవలం విదేశీ సహాయం పొందే దేశం కాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఒక ప్రధాన ప్రపంచ శక్తిగా అవతరించింది. అనేక దేశాలకు ఆర్థిక సహాయం, రుణాలను అందిస్తోంది. బడ్జెట్ గణాంకాల ప్రకారం.. భారత్ నుండి అత్యధిక ఆర్థిక సహాయం పొందిన దేశం భూటాన్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భూటాన్ దాదాపు రూ.2,068.56 కోట్ల సహాయం పొందింది. అయితే ఈ మొత్తం గత సంవత్సరం కంటే కొంచెం తక్కువ. 2023-24లో భూటాన్ కోసం సవరించిన సంఖ్య రూ.2,398.97 కోట్లు. భూటాన్ తర్వాత నేపాల్, మాల్దీవులు, మారిషస్ వంటి దేశాలు భారతదేశం సహాయ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి.భూటాన్‌కు రూ.2,068.56 కోట్లు, నేపాల్‌కు రూ.700 కోట్లు, మాల్దీవులకు రూ.400 కోట్లు ఇచ్చింది. అదనంగా మారిషన్‌కు రూ.370 కోట్లు, మయన్మార్‌కు రూ.250 కోట్లు, శ్రీలంకకు రూ.245 కోట్లు కేటాయించారు. ఆఫ్ఘనిస్తాన్, ఆఫ్రికన్ దేశాలు రూ.200 కోట్లు అందుకోగా, బంగ్లాదేశ్ రూ.120 కోట్లు, సీషెల్స్ రూ.400 కోట్లు, లాటిన్ అమెరికన్ దేశాలు రూ.300 కోట్లు అందుకుంటాయి.మనం అనేక దేశాలకు రుణాలు ఇవ్వడంతో పాటు ఇతర దేశాల నుంచి మనం కూడా రుణాలు తీసుకుంటున్నాం. మార్చి 2020 చివరి నాటికి భారతదేశం బాహ్య రుణం దాదాపు రూ.558.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది ప్రధానంగా వాణిజ్య రుణాలు, డిపాజిట్ల నుండి పెద్ద మొత్తంలో సహకారం కారణంగా ఉంది. కోవిడ్ మహమ్మారి సమయంలో భారతదేశం ఓఓఇ రంగం, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన సేవలకు మద్దతు ఇవ్వడానికి ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుండి కూడా రుణాలు తీసుకుంది.

# మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంపు

విజయవాడ, జనవరి 1 (భారత శక్తి)

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీ గ్రేడ్‌ను.. స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీని గ్రేడ్ 3 నుంచి గ్రేడ్1కు పెంచింది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను కూడా గ్రేడ్ 1 నుంచి సెలక్షన్ గ్రేడ్ పరిధిలోకి తీసుకువచ్చారు. ఈ నిర్ణయాలు తక్షణం అమల్లోకి వస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మూడు మున్సిపాలిటీల గ్రేడ్ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మున్సిపాలిటీ హోదాను గ్రేడ్ -1 నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచారు. 2022 సంవత్సరం నుంచి తణుకు మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే స్పెషల్ గ్రేడ్ కింద ఉన్న శ్రీసత్యసాయి జిల్లా కదిరి మున్సిపాలిటీని సెలక్షన్ గ్రేడ్ కిందకు తెచ్చారు. గడచిన రెండు సంవత్సరాల కాలంలో కదిరి మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయ, వ్యయాలను లెక్కలోకి తీసుకుని కదిరి మున్సిపాలిటీ హోదా పెంచారు.తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను కూడా గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 1కి తెచ్చారు. 2021 నుంచి వచ్చిన లెక్కలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు హోదా పెంపుపై నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని ప్రభుత్వం ఉత్తర్వులలో స్పష్టం చేసింది. మరోవైపు మున్సిపాలిటీల గ్రేడ్లు పెంచడం వలన పట్టణం అభివృద్ధికి మరిన్ని నిధులతో పాటుగా అధికారాలు కూడా లభిస్తాయి.మున్సిపాలిటీల హోదా పెరగడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే గ్రాంట్లతో పాటుగా.. ఆర్థిక సంఘం నిధులు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. అలాగే మున్సిపాలిటీ స్థాయి అనుసరించి.. కమిషనర్ హోదాతో పాటుగా సిబ్బంది సంఖ్య పెరిగి పరిపాలన వేగంగా జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి.మున్సిపాలిటీలకు అధిక నిధుల కేటాయింపుతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు. తాగునీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎక్కువ నిధులు కేటాయించేందుకు అవకాశం ఏర్పడుతుంది. అలాగే పార్కులు, వైకుంఠధామాలు, ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు కోసం కూడా ప్రత్యేకంగా నిధులు అందుతాయని అధికారులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీల జనాభా, ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని ఏపీ ప్రభుత్వం తణుకు, కదిరి, కొవ్వూరు మున్సిపాలిటీ హోదాను పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది.

# బీజేపీలోకి దువ్వాడ...

శ్రీకాకుళం, జనవరి 1 (భారత శక్తి)



దువ్వాడ శ్రీనివాస్ బీజేపీలో చేరుతారా? ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసింది. త్వరలో ఆయనపై శాశ్వత బహిష్కరణ జరుగుతుందని ప్రచారం నడుస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలుగా ఉన్న ధర్మాన బ్రదర్స్ పై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు దువ్వాడ. గతంలో కుటుంబ వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో పార్టీ ఆయన పై సస్పెన్షన్ వేటు వేసింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ హస్తం ఉందన్నది దువ్వాడ అనుమానం. ఇప్పుడు ఆ బాధతోనే ధర్మాన బ్రదర్స్ పై నిప్పులు చెరుగుతున్నారు దువ్వాడ శ్రీనివాస్. అయితే ఇప్పుడు దువ్వాడ శ్రీనివాస్ పై శాశ్వత బహిష్కరణ వేటు వేయాలని డిమాండ్ అధినేత పై పెరుగుతోంది. అదే జరిగితే దువ్వాడ ప్రయాణం ఎటు అనేది ఒక చర్చ.దువ్వాడ శ్రీనివాస్ తనపై సస్పెన్షన్ వేటుపడినా.. జగన్మోహన్ రెడ్డి విషయంలో గౌరవభావంతోనే ఉన్నారు. ఇప్పటికీ ఆయన విషయంలో గౌరవాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. కానీ శాశ్వత బహిష్కరణ చేస్తే మాత్రం దువ్వాడ శ్రీనివాస్ మరింత స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఉంది. అయితే ఇండిపెండెంట్ గా నిలిచి ధర్మాన కుటుంబాన్ని ఎదుర్కొంటానని చెబుతున్న ఏదో ఒక రాజకీయ పార్టీ ఇప్పుడు ఆయనకు అవసరం. అలాగని టిడిపి తో పాటు జనసేనలో చేరలేరు. ఒకవేళ దువ్వాడ శ్రీనివాస్ చేరుతానన్న అక్కడ చేర్చుకునే పొజిషన్ లేదు. అయితే ఇప్పుడు ఆయనకు కనిపిస్తోంది బిజెపి మాత్రమే. అయితే ఆ పార్టీలో చేరడం కూడా అంత సులువు కాదు. ఎందుకంటే కింజరాపు ఫ్యామిలీ అనుమతి లేనిదే బిజెపిలో కూడా ఎంట్రీ కష్టమే.అయితే జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలంటే దువ్వాడ శ్రీనివాస్ లాంటి నేతను బిజెపిలో చేర్పించాలి. కానీ ఆయన ధర్మాన ఫ్యామిలీతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాల్సి ఉంటుంది. అయితే దువ్వాడ శ్రీనివాస్ జగన్మోహన్ రెడ్డి పట్ల విపరీతమైన అభిమానంతో ఉంటున్నారు. పోనీ తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటుంది అంటే అది కనిపించడం లేదు. ఎందుకంటే జిల్లాలో దువ్వాడ కంటే ధర్మాన ఫ్యామిలీకి బ్యాక్ గ్రౌండ్ ఎక్కువ. పార్టీకి వారు కీలకం కూడా. పైగా దువ్వాడ శ్రీనివాస్ పై వివాదాస్పద ముద్ర ఉంది. వదులుకుంటే దువ్వాడ శ్రీనివాస్ ను వదులుకుంటారు కానీ.. ధర్మాన బ్రదర్స్ ను వదులుకునే ఛాన్స్ లేదు. అయితే బిజెపిలో చేరిక కూడా దువ్వాడకు అంత ఈజీ కాదు.. కానీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టిడిపి తో పాటు జనసేనలో చేరను కానీ.. బిజెపి విషయంలో మాత్రం అలా మాట్లాడడం లేదు. సో ఆయనకు బిజెపి ఆప్షన్ గా ఉంది. కానీ ఆ పార్టీ చేర్పించుకుంటుందా? లేదా అన్నది అనుమానం.

## పాకిస్తాన్ కు వ్యతిరేకంగా భారత్ బిగ్ స్కెచ్

న్యూఢిల్లీ, జనవరి 1(భారత శక్తి) ,భారత్?ఒమాన్ మధ్య వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు చరిత్రలో లోతుగా పాతుకుపోయాయి. చత్రపతి శివాజీ నుంచి గ్రాండ్ ముఫ్తీ వరకు సత్సంబంధాలు, మస్కట్‌లో భారతీయ వ్యాపారుల స్థిరపడడం ఈ బంధాల చిహ్నాలు. ఇటీవల డిసెంబర్ 29న ప్రారంభమైన కౌండిన్య షిప్ యాత్ర ప్రాచీన నావికా మార్గాలను పునరుద్ధరించి ఈ వారసత్వాన్ని గుర్తు చేసింది.ఇదిలా ఉంటే ప్రధాని మోదీ ఇటీవల ఒమాన్‌లో పర్యటించారు. భారత ఎగుమతులపై సుంకాలు లేకుండా ఒప్పందం చేసుకున్నారు. ఇంధన రంగం, పర్యాటకం, ప్రబల సాంకేతికతలపై 4 బిలియన్ డాలర్ల ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు రెండు దేశాల మధ్య వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తూ భారత ఆర్థిక ప్రభావాన్ని పెంచుతాయి.ఒమాన్ సుల్తాన్ అనుమతితో డుకం ఎయిర్‌బేస్, డకం పోర్టులో భారత నౌకాదళానికి ప్రవేశం లభించింది. హిందూ మహాసముద్రంలోకి ఆఫ్ ఆర్మోజ్ జలసంధి సమీపంలో ఉన్న ఈ స్థావరం యుద్ధనౌకల రిపేర్లు, ఇంధన పునరునామి అవకాశాలను అందిస్తుంది. పడవల రాకపోకలపై నిఘా పెట్టే సామర్థ్యం భారత్‌కు కీలక ప్రయోజనం.చిబూటీలోని భారత స్థావరంతోపాటు డుకం ఆధారం చైనా, అమెరికా నౌకలపై పరిశీలన అవకాశాన్ని కల్పిస్తుంది. పాకిస్తాన్ గ్వాదర్ పోర్టు, ఇరాన్ చాబహార్ పోర్టులకు సమీపంలో ఉండటం వల్ల అచేబియా జలాల్లో శత్రు కదలికలు గమనించవచ్చు. డుకం?చాబహార్ సమీకరణం ప్రాంతీయ ఆధిపత్యానికి బలమైన స్థాపన.ఒమాన్‌తో భారత్ సైనిక వ్యాసాలు ఏటా జరుగుతాయి.

# రేణుకా కధ చాలా ఉంది

విశాఖపట్టణం, జనవరి 1, (భారత శక్తి)

అనకాపల్లి జిల్లా నాతవరం పోలీసులు ఇటీవల ఓ గంజాయి ముఠాను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వీరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని రేణుక కూడా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కేసులో రేణుక ప్రస్తుతం విశాఖ సెంట్రల్ జైలులో ఉంది. అయితే రేణుకకు సంబంధించి అనేక సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. రేణుక సాఫ్ట్‌వేర్ జాబ్ చేసినట్లు చెప్తున్నా.. ఆమె వ్యవహార శైలి నేపథ్యంలో పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అటు ఊరిజనం కూడా రేణుక బీటెక్ ఎక్కడ చదివిందో తెలియదని చెప్తున్నారు.అనకాపల్లి జిల్లాలో పోలీసులకు చిక్కిన గంజాయి స్మగ్లర్ రేణుక విషయంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన రేణుక.. చిన్న వయసులోనే పక్కదారి పట్టినట్లు తెలిసింది. చిన్నప్పుడే నేరాలకు అలవాటు పడి.. గంజాయి స్మగ్లర్‌గా మారినట్లు తెలిసింది. సంతకవిటి మండలానికి చెందిన రేణుక 17 ఏళ్ల వయసులోనే చోరీలకు పాల్పడినట్లు ఆమె ఊరిజనం చెప్తున్నారు. అది బయటపెట్టారనే కోపంతో ఓ హత్య కూడా చేసినట్లు వెల్లడించారు. చిన్న వయసులో ఉన్నప్పుడు.. గ్రామంలోని ఓ ఇంట్లోకి చొరబడి బంగారం కాజేసిందట. బంగారు నగలను ఇంట్లో పెట్టి పొలానికి వెళ్లిన ఓ మహిళ ఇంట్లోకి దొంగగా ప్రవేశించిన రేణుక.. ఆ నగలను కాజేసినట్లు ఊరిజనం చెప్తున్నారు.రేణుక ఇంట్లోకి వెళ్లిన విషయాన్ని గమనించిన ఎదురింటావిడ.. చోరీ జరిగిన ఇంటి మహిళకు ఈ సంగతి తెలియజేసింది. దీంతో ఎదురింటావిడ మీద కోపం పెంచుకున్న రేణుక.. ఆమెకు ఉన్న ఒక్కగానొక్క కొడుకును గొంతు నులిమి చంపేసి.. మేడపై పడేసినట్లు గ్రామస్థులు చెప్తున్నారు. ఈ విషయంపై బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వెల్లడించారు. ఈ కేసులో తాత్కాలికంగా ఊరట లభించటంతో.. రాజమండ్రిలో ఉంటున్న సోదరుడి ఇంటికి వలస వెళ్లినట్లు వివరించారు.అనంతరం రాజమండ్రి నుంచి బెంగళూరుకు రేణుక మకాం మార్చింది. బెంగళూరులో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు ఊరిజనానికి చెప్తూ వచ్చింది. అయితే బీటెక్ చదివి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నానని చెప్పే రేణుక.. బీటెక్ ఎక్కడ చదివిందో తమకు తెలియదని ఊరిజనం చెప్తూ ఉండటం గమనార్హం. ఊర్లో ఉన్న తల్లిదండ్రులను చూసేందుకు కూడా గత పదేళ్ల నుంచి రాలేదని చెప్తున్నారు. ఓసారి సాలూరులో గంజాయి తరలిస్తూ పోలీసులకు చిక్కినట్లు సమాచారం ఉందని చెప్తున్నారు.మరోవైపు ఏజెన్సీ ప్రాంతంలో గంజాయిని కొనుగోలు చేసి.. ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలించే ముఠాలో రేణుక కొన్ని రోజులు పనిచేసినట్లు తెలిసింది. ఆ తర్వాత మరికొందరితో గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని.. గంజాయిని ఏజెన్సీ ప్రాంతాల నుంచి చెన్నైకు చేర్చేవారని.. అక్కడి నుంచి సముద్ర మార్గంలో శ్రీలంక స్మగ్లర్లకు అమ్మేవారని తెలిసింది. మరోవైపు బీటెక్ చదివి ఐటీ జాబ్ చేశానని.. ఆ తర్వాత జాబ్ వదిలేసి గంజాయి దందాలోకి వచ్చినట్లు పోలీసుల వద్ద రేణుక చెప్పినట్లు సమాచారం. అయితే ఆమె వ్యవహార శైలిపై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తు?న్నారు.

# కొత్త ఏడాది కొత్త వ్యూహాలు

విజయవాడ, జనవరి 1,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కన్నూమిన్నూ కానరాలేదు. కొత్త విధానాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఎవరి సలహాయో తెలియదు కాని సోషల్ ఇంజినీరింగ్ పేరుతో ప్రధానమైన కులాలను తమ వైపునకు తిప్పుకోవాలని జగన్ ప్రయత్నించారు. అందుకే అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నామస్మరణలు చేస్తూ మిగిలిన సామాజికవర్గాలను మర్చిపోయారన్నది వైసీపీ నేతలే చేస్తున్న విమర్శ. అందుకే రాష్టరంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు పార్టీకి దూరమయ్యాయని, ఫలితంగానే పదకొండు సీట్లకు పరిమితమయ్యాయని వారు బాహాటంగా చెబుతున్నారు. లబ్దిదారుల ఎంపికతో పాటు నగదు బదిలీకి కూడా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే జగన్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో విఫలమయిందంటున్నారు?వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక కుల రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నించేసింది. అన్ని కులాలను దగ్గరకు తీసుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన సామాజికవర్గాలకు దూరమయింది. ఎన్నికల్లో అన్ని రకాలుగా పార్టీకి ఉపయోగపడిన వారిని మాత్రం పక్కన పెట్టింది. మరొక వైపు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నినాదంచేస్తూనే సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తున్నట్లు కనిపించింది. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మంత్రి పదవులు ఇవ్వడం, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అణగారిన వర్గాల్లో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. కానీ అసలైన నిర్ణయాధికారం, ఆర్థిక లావాదేవీలు, పార్టీ యంత్రాంగంపై పట్టు మాత్రం రెడ్డి సామాజికవర్గం చేతుల్లోనే కేంద్రీకృతమై ఉండటంతో వారు కూడా ఎన్నికల నాటికి దూరమయ్యారుఅటు కాకుండా ఇటు కాకుండా అయినట్లయింది వైసీపీ పరిస్థితి. అందుకే ఎక్కువ మంది వైసీపీ నేతలు ఇప్పుడు వాస్తవంలోకి జగన్ వస్తేనే పార్టీని ప్రజలు ఆదరిస్తారంటున్నారు. బీసీ నినాదం ఎంతగా ఎత్తుకున్నా మొన్నటి ఎన్నికల్లో ఫలితం లేకుండా పోయిందని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. లేకుంటే అదే రకమైన వ్యూహాలతో వెళితే ఈసారి కూడా భంగపాటు తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఒకవైపు క్యాడర్ లో ఆత్మవిశ్వాసం నింపుతూ మరొకవైపు అన్ని సామాజికవర్గాలను దగ్గరకు తీసుకునే ప్రయత్నం చేయడంతో పాటు రాజకీయాలను వ్యాపారంగా మార్చవద్దని కూడా చాలా మంది జగన్ కు సూచిస్తున్నారు. అలా అయితేనే పార్టీకి భవిష్యత్ ఉంటుందని, లేకుంటే ఉండదన్న హెచ్చరికలు బలంగా వినిపిస్తున్నాయి.



# నాల్కో ప్రకటనతో గిరిజనుల ఆందోళన


విజయనగరం,జనవరి (భారత శక్తి)

ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులోని కొటియా వివాదస్పద గ్రామాల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కొటియా ప్రాంతంలో బాక్సైట్ తవ్వకాలు ప్రారంభిస్తామంటూ నాల్కో కంపెనీ చేసిన ప్రకటనతో అక్కడి గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివాదాల్లో ఉన్న కొటియా భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో క్లారిటీ లేకుండా ఒరిస్సా అనుమతులు ఇవ్వడంపై కొటియావాసులు ఆందోళనకు దిగుతున్నారు. కొటియా ప్రాంతంలో ఎలాంటి కార్యకలాపాలు జరపకూడదని సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉన్నప్పటికీ బాక్సైట్ తవ్వకాలు ఎలా సాధ్యమవుతాయని ప్రశ్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పార్వతీపురం మన్యం జిల్లా, ఒడిశాలోని కోరాపుట్ జిల్లా సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత విలువైన ప్రాంతం. ఈ ప్రాంతంలోని 22 గ్రామాలు ఏ రాష్ట్రానికి చెందుతాయన్నది దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాదం. ఈ భూభాగం తమదంటే తమదంటూ ఇరు రాష్ట్రాలు కోర్టు మెట్లక్కాయి. దీంతో భూభాగం ఏ రాష్ట్రానికి చెందిందో పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని అప్పటి వరకు ఈ ప్రాంతంలో ఇరు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం కూడా ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకూడదని 1968 డిసెంబర్ 2న సుప్రీంకోర్టు స్టేటస్-కో ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి యథాతథ స్థితి కొనసాగాల్సి ఉంది. అలా ఈ ప్రాంతవాసులకు ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ఇవ్వొచ్చు కానీ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మాత్రం కుదరదు.అలా ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఏపి ప్రభుత్వం అమలుచేస్తుంది.. కానీ ఒరిస్సా ప్రభుత్వం మాత్రం కోర్టు తీర్పుకు విరుద్దంగా.. కొటియాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ తమ అధీనంలోకి తీసుకునేలా దూకుడుగా ముందుకు వెళ్తుంది. ఇక్కడ ఉన్న 22 గ్రామాల్లో ఒడిశా ప్రభుత్వ భవనాలు, రోడ్లు ఇతర మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తుంది. అలాగే ఏపీ అధికారులు, ప్రభుత్వ సిబ్బంది ఈ ప్రాంతంలో ఏమైనా ప్రభుత్వ పథకాల కోసం వెళ్తే వారిని కొటియా గ్రామాల నుండి బలవంతంగా వెనక్కి పంపిస్తుంది. పలువురుపై కేసులు కూడా పెడుతుంది. ఈ క్రమంలోనే కొటియావాసులు సైతం తాము ఏపీతో ఉంటామని ఒడిశాలో ఉండమని ఆందోళనలు చేపడితే.. అలా ఆందోళనకు దిగిన వారిపై సైతం కేసులు పెడుతుంది ఒడిశా ప్రభుత్వం. అలా ఎప్పటికప్పుడు కొటియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే ఇప్పుడు తాజాగా బాక్సైట్ గనుల అంశం మళ్లీ కొటియాలో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తుంది. 2026 కొత్త సంవత్సరంలో కొటియా సమీపంలోని పొట్టంగి ప్రాంతంలో సుమారు 660 హెక్టార్లు, అంటే దాదాపు 1750 ఎకరాల్లో నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలు ప్రారంభించేందుకు ఒడిశా ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. దీంతో కొటియా ప్రాంత గిరిజనుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. కొటియా పరిధిలో నివసిస్తున్న గిరిజనుల్లో ఒక్కసారిగా భయం నెలకొంది. బాక్సైట్ తవ్వకాలు జరిగితే తమ గ్రామాల పరిస్థితి ఏంటి? పోడు వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్న తమ భూములు పరిస్థితి ఏంటి? తమ అటవీ హక్కులు, జీవనాధారం ఏమవుతాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తవ్వకాలు ఎలా చేస్తారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకు ఒడిశా ప్రభుత్వం ఎలా అనుమతిస్తుంది అని నిలదీస్తున్నారు.తవ్వకాలు చేస్తే మేం ఎక్కడికి వెళ్లాలి? ప్రభుత్వం మాకు ముందుగా చెప్పాలి కదా అని నిలదీస్తున్నారు. ఇదిలా ఉండగా, నాల్కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బ్రిజేంద్ర ప్రతాప్ సింగ్ వచ్చే జూన్ నాటికి బాక్సైట్ తవ్వకాలను ప్రారంభించాలన్న లక్ష్యంతో ఉన్నామని వెల్లడించారు. ఒడిశాలోని పొట్టంగి ప్రాంతంలో బాక్సైట్ గనుల అభివృద్ధి ద్వారా అల్యూమినియం వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. గనుల అభివృద్ధి బాధ్యతలను దిలీప్ బిల్డ్‌కాన్ సంస్థకు కూడా అప్పగించినట్టు చెప్పారు. కోరాపుట్ జిల్లా దామనోడి అల్యూమినా రిఫైనరీ సామర్థ్యాన్ని ప్రస్తుత 22.75 లక్షల టన్నుల నుంచి మరో 10 లక్షల టన్నులకు పెంచాలని నాల్కో లక్ష్యంగా పెట్టుకుంది. ముడి పదార్థాల కోసం ఒడిశా ప్రభుత్వం నుంచి సుమారు 697 హెక్టార్ల భూమిని 50 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్టు వెల్లడించారు. అలా నాల్కో చైర్మన్ ఇచ్చిన స్టేట్మెంట్ తో గిరిజనులు ఆందోళనలో పడ్డారు. సుప్రీంకోర్టు స్టేటస్‌కో ఉన్న కొటియా పరిధిలో ఈ తవ్వకాలు చట్టబద్ధమేనా? 22 గ్రామాలపై ఎలాంటి ప్రభావం పడనుంది? అటవీ హక్కుల చట్టం, గ్రామసభ అనుమతులు తీసుకున్నారా? లేదా? అవేమీ లేకుండా నాల్కో సంస్థకు ఎలా అనుమతులు ఇచ్చింది? నాల్కో సంస్థ ఎలా త్రవ్వకాల పై ప్రకటిస్తుంది? అన్న అనేక అంశాల పై ఒడిశా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు. అయితే మరోసారి దూకుడుగా వెళ్తున్న ఒడిశా ప్రభుత్వ వ్యవహారం పై ఏపి ప్రభుత్వం స్పందించాలని అంటున్నారు ఏపి మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర. ఏపికి చెందిన భూములను ఒడిశా ఎలా అనుమతులు ఇస్తుంది? సుప్రీంకోర్టు స్టేటస్ కో ఉన్నప్పటికీ ఒడిశా ఎలా ఏకపక్షంగా వ్యవహరించి నాల్కో సంస్థకు బాక్సైట్ తవ్వకాలకు అనుమతి ఇస్తారు అని మండిపడుతున్నారు.

# ఏపీని భయపెడుతున్న స్క్రబ్ టైఫస్..
## 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు..

కాకినాడ, జనవరి 1, (భారత శక్తి)

ఆంధ్రప్రదేశ్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే 22 మంది మరణించగా.. గడిచిన రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. చిత్తూరు జిల్లాలో అత్యధిక కేసులు నమోదవుతుండగా.. తర్వాత స్థానాల్లో తిరుపతి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఇక్కడ కూడా స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి. అపరిశుభ్రత, అవగాహన లోపమే దీనికి కారణమని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో గుర్తిస్తే ప్రాణాపాయం ఉండదని వైద్యులు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్క్రబ్ టైఫస్ వ్యాధి వణికిస్తోంది. రోజురోజుకు రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ కేసులు, మరణాలు గణనీయంగా పెరుగుతున్నాయి. అయితే ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు గత రెండు సంవత్సరాల నుంచే నమోదవుతున్నా... అధికారికంగా మరణాలు సంభవించినట్లు వివరాలు లేవు. కానీ ఈ సంవత్సరం మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇప్పటి వరకు ఏపీలో స్క్రబ్ టైఫస్ బారిన పడి 22 మంది మరణించారు. గత రెండేళ్ల నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 2 వేలకు పైగా పాజిటివ్ కేసులు నమోదు కాగా... అత్యధికంగా చిత్తూరు జిల్లాలో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. రెండేళ్ల నుంచి ఏపీలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు అవుతున్నాయి. 2023లో 548, 2024 సంవత్సరంలో 514 కేసులు నమోదు కాగా... ఈ సంవత్సరం ఇప్పటి వరకు 491 కేసులు నమోదయ్యాయి. మరో వైపు తిరుపతి జిల్లాలోనూ కేసులు పెరుగుతున్నాయి. కాకినాడ, విశాఖపట్నం జిల్లాలు కూడా ఆందోళనకర సంఖ్యలో స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్నాయి.పరిసరాల అపరిశుభ్రత, అవగాహన లేమి స్క్రబ్ టైఫస్ వ్యాప్తికి ప్రధాన కారణాలు అంటున్నారు. అయితే స్క్రబ్ టైఫస్ వ్యాధిని సకాలంలో గుర్తిస్తే పెద్దగా సమస్య ఉండదని వైద్యులు చెబుతున్నారు. కానీ చాలామంది జ్వరానికి వాడే సాధారణ మందులు వాడి, పరిస్థితి తీవ్రమయ్యాకే ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. అందువల్లే ప్రాణాపాయం ఏర్పడుతోంది. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధి నివారణ చర్యలపై




అవగాహన పెంచుకోవడం చాలా ముఖ్యం అంటున్నారు నిపుణులు.అపరిశుభ్ర పరిసరాలు, వ్యవసాయ ప్రాంతాలు, తేమ ఎక్కువగా ఉండే పొదల్లో తేవీటి పురుగు (చిగ్గర్ మైట్) ఎక్కువగా తిరుగుతుంది. దీని కాటు వల్లే స్క్రబ్ టైఫస్ వస్తుంది. ఈ పురుగు కొత్తది కాదని, ఏళ్లుగా ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే గత కొన్నాళ్లుగా ఈ పురుగు ఎందుకు ప్రమాదకరంగా మారిందనేది నిపుణులకు ఇంకా అంతుచిక్కడం లేదు. దేశవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నా... ఆంధ్రప్రదేశ్‌లోనే మరణాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది.స్క్రబ్ టైఫస్ కేసులు మరింత పెరుగుతుండటంతో... దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేయడానికి, బ్యాక్టీరియాలోని రకాలను గుర్తించడానికి జీనోమ్ సీక్వెన్సింగ్ పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతి సంవత్సరం ఒక అంటువ్యాధి ప్రజారోగ్యానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో... వైద్య రంగ నిపుణులను సలహాదారులుగా నియమించి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా, అంటువ్యాధుల నివారణకు జాతీయ వైద్య సంస్థలు, కీలక రంగాల నిపుణులతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ టాస్క్‌ఫోర్స్ వ్యాధి నియంత్రణకు అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తుంది.

# ఏపీపై కాంగ్రెస్ ఫోకస్

విజయవాడ,జనవరి 1 ( (భారత శక్తి)



ఏపీపై కాంగ్రెస్ హై కమాండ్ ఫుల్ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల నాటికి బలంగా ఉనికి చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఎందుకంటే ఏపీ అసెంబ్లీతో పాటే సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ఆ సమయానికి పార్టీ బలం పుంజుకునేలా చేయాలన్నది అధినాయకత్వం ఆలోచన. ముఖ్యంగా ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ చూస్తున్నారు. ఆమె నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు గమనించి మార్పులు చేర్పులు చేస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా షర్మిలను తొలగించి కొత్త నాయకత్వాన్ని తెరపైకి తెస్తారని తెలుస్తోంది. ప్రముఖంగా ఓ కాపు నేత పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వానికి ఏపీ నుంచి అధిక మద్దతు ఉంది. ఇక్కడ ప్రభావం చూపిస్తే ఎన్డీఏ కు ధీటుగా కాంగ్రెస్ పార్టీని నిలవవచ్చన్నది అధినాయకత్వం ఆలోచన.2024 ఎన్నికలకు ముందు వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ రాష్ట్ర బాధ్యతలు అప్పగించారు. కానీ ఆమె వ్యక్తిగత అజెండాతో ముందుకు వెళ్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. పైగా ఏపీలో ఎన్డీఏ కూటమి ఉంది. దానికి ధీటుగా వెళ్లాల్సిన షర్మిల జగన్మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీని జగన్ దెబ్బతీసి ఉన్నందున కాంగ్రెస్ హై కమాండ్ కూడా షర్మిలను ప్రోత్సహించింది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డిని షర్మిల టార్గెట్ చేయడం కాంగ్రెస్ హై కమాండ్ కు నచ్చలేదు. అందుకే ఆమె స్థానంలో కొత్త నేతను రంగంలోకి దించనున్నట్లు సమాచారం. అది కూడా భవిష్యత్తు ఆలోచనతోనే ఆ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. షర్మిల ఉంటే జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వైపు చూడరు. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్ పార్టీ వైపు చూసేలా కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకి అధినాయకులుగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అందుకే జాతీయస్థాయిలో బలోపేతం చేయాలంటే ఈ ముగ్గురు నేతలు తలో రాష్ట్రాల పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవాలి. అందులో భాగంగానే ఏపీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రియాంక గాంధీ తీసుకున్నట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి వివిధ కారణాలతో బయటకు వెళ్లిపోయిన వారికి నేరుగా ఆమె ఫోన్లు చేస్తున్నారు. అయితే బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన యువనాయకత్వానికి రాష్ట్ర పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే వంగవీటి మోహన్ రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణకు బాధ్యతలు కట్టబెడితే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఓ మాజీ ఎంపీ మధ్యవర్తిత్వంతో వంగవీటి రాధాకృష్ణతో చర్చలు కూడా జరిగినట్లు తెలుస్తోంది. ఆయన సానుకూలంగా స్పందిస్తే కాంగ్రెస్ పార్టీలో చేర్పించి అధ్యక్ష బాధ్యతలు ఇస్తారని సమాచారం. మరి ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# పెద్దిరెడ్డికి చెక్ పెట్టేందుకేనా...

తిరుపతి, జనవరి 1, ((భారత శక్తి)



సీఎం చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా..అందులో ఏదో ఒక పొలిటికల్ కోణం ఉంటుంది. ఇది కామన్. చంద్రబాబు పనితీరు మీద అవగాహన వాళ్లు ఎవరైనా చెప్పే మాట ఇదే. ఇప్పుడు జిల్లా పునర్విభజన విషయంలో కూడా చంద్రబాబు వ్యూహాత్మక డెసిషన్ తీసుకున్నారన్న టాక్ వినిపిస్తోందిగత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడంతో పాటు..ప్రజలకు పాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేశారు. అయితే పాత జిల్లాల్లో అన్నమయ్య జిల్లా పేరు ఉన్నప్పటికీ.. ఆ జిల్లా మ్యాపే మారిపోయింది. అన్నమయ్య జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గాన్ని ఒక్కో జిల్లాల్లో కలిపేసింది కూటమి సర్కార్.అయితే ఒక్క రాయచోటి ప్రజల కోసమే జిల్లా చేయలేమని.. సాంకేతిక అంశాలు ఎన్నో ముడిపడి ఉంటాయని సీఎం చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. కానీ అన్నమయ్య జిల్లా విభజన వెనక పెద్ద స్కెచ్చే ఉందన్న టాక్ బయలుదేరింది. రాజకీయంగా రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో బలంగా నాటుకుపోయిన పెద్దిరెడ్డి ఫ్యామిలీ ప్రభావాన్ని తగ్గించాలన్నదే చంద్రబాబు వ్యూహమంటూ చర్చ జరుగుతోంది. అన్నమయ్య జిల్లా విషయంలో అటు ప్రజల కోరిక నేరవేరుస్తూ..ఇటు తన పొలిటికల్ స్కెచ్ వర్కౌట్ అయ్యేలా బాబు డెసిషన్ తీసుకున్నారన్న ప్రచారం మొదలైంది. అటు స్వామికార్యం..ఇటు స్వకార్యం రెండూ నెరవేరినట్లు అయిందన్న టాక్ కూడా నడుస్తోంది.వైసీపీ హయాంలో కుప్పంలో చంద్రబాబుకు గడ్డు పరిస్థితులను క్రియేట్ చేశారు. 2024లో అధికారంలో వచ్చాక చంద్రబాబు కూడా తిరిగి ఇచ్చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. కుంభకోణాల ఉచ్చులో ఇరుక్కుపోయిన పెద్దిరెడ్డి ఫ్యామిలీని..రాజకీయంగా కూడా దెబ్బతీసేలా పావులు కదుపుతున్నారని అంటున్నారు. పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గాన్ని చిత్తూరు జిల్లా పరిధి నుంచి అన్నమయ్య జిల్లా పరిధిలో మార్పించారు.దీంతో రాజంపేట లోక్‌సభ నియోజకవర్గంలో పెద్దిరెడ్డి ప్రభావాన్ని తగ్గించే ప్లాన్ ఉందంటున్నారు. ఇక నకిలీ మద్యం కేసులో పెద్దిరెడ్డి సోదరుడు ద్వారకానాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న తంబళ్లపల్లె ఉండటం మరో అస్త్రం దొరికినట్లు అయిందంటున్నారు. అటు భూ కుంభకోణం, ఇటు లిక్కర్ స్కామ్ ఆరోపణల్లో చిక్కుకున్న పెద్దిరెడ్డి కుటుంబం..ఇటు రాజకీయంగా కూడా ఇబ్బందుల పాలయ్యే పరిస్థితిని క్రియేట్ చేస్తున్నారటఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధులున్న అన్నమయ్య జిల్లాను మూడు నియోజకవర్గాలకు పరిమితం చేశారు. ఆ మూడు నియోజకవర్గాల్లో రాజంపేటను వైఎస్సార్ కడప జిల్లా పరిధిలోకి తెచ్చారు.

కోడూరును తిరుపతి జిల్లాలో మెర్జ్ చేశారు. రాయచోటిని కొత్తగా ఏర్పడే మదనపల్లి జిల్లాలో కలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తూ నిర్ణయం తీసుకోవడంతో..రాయచోటి జిల్లా కేంద్రాన్ని కోల్పోయింది. ఇటు చిత్తూరు జిల్లాకు పుంగనూరు దూరం కావడంతో చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి ప్రభావం తగ్గుతుందనేది టీడీపీ అంచనా అంటున్నారు.అన్నమయ్య జిల్లాకు చెందిన రాజంపేట లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మూడు కీలక అసెంబ్లీ నియోజకవర్గాలు మూడు జిల్లాల పరిధుల్లోకి వెళ్లిపోయాయి. దీంతో ఆ మూడు సెగ్మెంట్లపై కూడా పెద్దిరెడ్డి ఫ్యామిలీ పట్టు కోల్పోవడం ఖాయమని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారట. ఇలా పెద్దిరెడ్డి కుటుంబం రాజకీయ ఆధిక్యతను దెబ్బతీసే స్కెచ్ వేశారన్న టాక్ వినిపిస్తోంది.

========================

# 2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ

ముంబై, జనవరి 1(భారత శక్తి)

దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. 2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ (అఉూ) వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ (ూఉూ) వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (ఎఉూ) ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి. మరోవైపు, డిసెంబరులో జీఎస్టీ రిఫండుల రూపంలో రూ.28,980 కోట్లను ప్రభుత్వం వెనక్కి చెల్లించింది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40 శాతం వంటి కొత్త పన్నుల శ్లాబులు ప్రవేశపెట్టినప్పటికీ, పొగాకు, పాన్ మసాలా వంటి వాటిపై సెస్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి కొన్ని వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వసూళ్లు పెరగడం విశేషం.

# డాన్ ఇంట నగదు...
# వజ్రాలే... వజ్రాలు

ఛండీఘడ్, జనవరి 1, (భారత శక్తి)

ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో లెక్కల్లో చూపని నగదు 5 కోట్ల రూపాయలకు పైగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో పాటు సుమారు 8 కోట్ల రూపాయల విలువైన బంగారం, వజ్రాల నగలున్న సూట్‌కేస్, 35 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల పత్రాలు దొరికాయి. మొత్తం కలిపి సుమారు 48 కోట్ల రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సోదాలు మంగళవారం మొదలై బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. అక్రమంగా సంపాదించిన డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులను, కరెన్సీ నోట్లను లెక్కించే యంత్రాన్ని కూడా పిలిపించారు. రాజకీయ అండతో ఇందర్జీత్ సింగ్ యాదవ్ బెదిరించి డబ్బులు వసూలు చేశాడని, ఈ డబ్బుతోనే అక్రమాలకు పాల్పడ్డాడని అధికారులు తెలిపారు. యాదవ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. అతను యూఏఈకి పారిపోయి ఉంటాడని అనుమానిస్తున్నారు. హరియాణాకు చెందిన ఇందర్జీత్ సింగ్ యాదవ్ పలు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. అతడు యూఏఈ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండేవాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నాడు. ఈ క్రమంలో డిసెంబర్ 30న దిల్లీలోని సర్వప్రియా విహార్‌లో ఉన్న ఇందర్‌జిత్ సన్నిహితుడి నివాసంలో ఈడీ సోదాలు మొదలుపెట్టింది. భారీ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు గుర్తించింది."ఇందర్జీత్ సింగ్



యాదవ్ అక్రమంగా బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ప్రైవేట్ ఫైనాన్షియర్ల నుండి బలవంతంగా డబ్బులు తీసుకోవడం, ఆయుధాలతో బెదిరించడం, ఇలాంటి అక్రమ కార్యకలాపాల ద్వారా డబ్బు సంపాదించడం వంటి వాటిపై మనీ లాండరింగ్ కేసు నమోదు చేశాం" అని ఈ కేసు విచారణలో ఉన్న ఒక సీనియర్ అధికారి చెప్పారు. యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆయుధాల చట్టం, ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, ఛార్జిషీట్లు కూడా దాఖలు చేశారు. ఈడీ దాడుల్లో బయటపడిన ఆస్తుల విలువ చాలా ఎక్కువగా ఉండటంతో, ఈ కేసు మరింత తీవ్రంగా మారింది. యాదవ్ అక్రమ సంపాదన వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌ను ఈడీ అధికారులు బయటపెట్టే పనిలో ఉన్నారు.

# అప్పు కోటి 75 లక్షలు...
# వడ్డీతో కలిసి 147 కోట్లు

సింగపూర్, జనవరి 1, (భారత శక్తి)

అప్పులు తీసుకుంటే సకాలంలో చెల్లించాలి. లేకపోతే వడ్డీలు, వాటి మీద చక్రవడ్డీలు, ఫైన్లు ఇలా తడిసిమోపెడు అవుతూ ఉంటాయి. అప్పు తీర్చలేని పరిస్థితి ఉంటే.. అసలు రుణాలు తీసుకోకపోవడమే బెటర్ అంటూ ఎంతో మంది ఆర్థిక నిపుణులు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ చాలా మంది అదే ఊబిలోకి చిక్కుకుపోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలా ఎంతో మంది అప్పులు తీసుకుని.. వాటిని కట్టలేక తిప్పలు పడుతూ ఉన్న ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడ్డవారు ఎంతో మంది ఉన్నారు. తాజాగా సింగపూర్‌కు చెందిన ఒక వ్యక్తి రూ.1.75 కోట్ల అప్పు తీసుకుంటే.. వడ్డీ, పెనాల్టీల కారణంగా అది ఏకంగా రూ.147 కోట్లకు చేరిన విస్తుపోయే ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని పరిశీలించిన సింగపూర్ హైకోర్టు జడ్జి ఫిలిప్ జేయరత్నం.. తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఈ ఘటన మనస్సాక్షిని కలిచివేసేది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. సింగపూర్‌లోని ఒక లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారి వద్ద ఆ వ్యక్తి.. అప్పు తీసుకోగా.. అది అతడి జీవితాన్నే తలకిందులు చేసింది. 2010లో ఆ వ్యక్తి తన అవసరాల కోసం సుమారు రూ.1.75 కోట్ల అప్పు తీసుకున్నాడు. అందుకు నెలకు 4 శాతం (ఏడాదికి 48 శాతం) చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నాడు. వాయిదా చెల్లించడం ఆలస్యమైతే నెలకు 8 శాతం అదనపు వడ్డీ, ఆలస్యంగా చెల్లిస్తే.. ప్రతీ నెలా రూ.1.75 లక్షలు ఫైన్‌గా నిర్ణయించారు. దీంతో అది కేవలం 4 ఏళ్లలోనే అంటే 2014 నాటికి ఆ అప్పు రూ.21 కోట్లకు చేరింది. 2021 నాటికి అది ఏకంగా రూ.147 కోట్లకు ఎగబాకింది. అతడు తీసుకున్న అప్పు కొండలా పేరుకుపోయి అప్పు తీర్చలేకపోయిన తరుణంలో తన సొంత ఇంటిని ఆ వడ్డీ వ్యాపారికి విక్రయించాల్సి వచ్చింది. ఆ ఇంటిని రూ.14 కోట్లకుఆ వడ్డీ వ్యాపారి సంస్థ డైరెక్టరుకే అమ్మేసినప్పటికీ అతని అప్పు తీరలేదు. ప్రస్తుతం అతను అదే ఇంట్లో తన కుటుంబంతో కలిసి నెలకు సుమారు రూ.5 లక్షల నుంచి రూ.6 లక్షల అద్దె చెల్లిస్తున్నాడు. అద్దె చెల్లించలేదనే కారణంతో డైరెక్టర్ కోర్టుకు వెళ్లగా.. ఆ అప్పు పెరిగిన తీరు చూసి సింగపూర్ హైకోర్టు జడ్జి ఆశ్చర్యపోయారు. అంత తక్కువ అప్పు అంత భారీ స్థాయికి ఎలా చేరిందనే దానిపై పూర్తిస్థాయి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. వడ్డీ వ్యాపారి కావాలనే మోసం చేశాడా లేదా చట్టపరమైన నిబంధనలను ఉల్లంఘించారా అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. రూ.1.75 కోట్ల అప్పు కోట్లలోకి చేరడం అన్యాయమని.. ఇది సమాజ నియమాలకు విరుద్ధమని జడ్జి పేర్కొన్నారు.

సింగపూర్‌లో 2015 అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం లైసెన్స్ పొందిన వడ్డీ వ్యాపారులు నెలకు 4 శాతానికి మించి వడ్డీ వసూలు చేయకూడదు. లేట్ పేమెంట్ ఫీజు నెలకు రూ.4200కు మించకూడదు. కానీ ఈ వ్యక్తి అప్పు 2010లో తీసుకోవడం వల్ల పాత నిబంధనల లొసుగులను వడ్డీ వ్యాపారి అనుకూలంగా మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# అస్త్రాలు..శస్త్రాలు..రెడీ

హైదరాబాద్, జనవరి 1, (భారత శక్తి)

బహిరంగ సభ అయినా..మీడియా సమావేశం అయినా..చిట్ చాట్ అయినా..సందర్భం ఏదైనా మాజీ సీఎం కేసీఆర్ పేరు ఎత్తకుండా సీఎం రేవంత్ రెడ్డి ఉండలేరు. పోనీ కేసీఆర్ పేరు తీసుకుని వదిలేస్తారా అంటే..ఎడాపెడా మాటలు తూటాలు పేలుస్తారు. బహిరంగ సభలు, మీడియా సమావేశాల్లో కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ మాట్లాడుతున్న మాటలకు ఇప్పటికే బీఆర్ఎస్ క్యాడర్, లీడర్లు, కేసీఆర్ అభిమానులు హర్ట్ అవుతున్నారట. అలాంటిది కేసీఆర్ అసెంబ్లీకి వస్తే..వివిధ అంశాలపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై నోరుజారకుండా ఉంటారా.? ఇదే ఇప్పుడు బీఆర్ఎస్ నేతలను ఆందోళనకు గురిచేస్తున్న అంశమట. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని సవాల్ విసురుతున్నారని డౌట్ పడుతున్నారట బీఆర్ఎస్ లీడర్లు. బాస్ సభకు వెళ్తే మంచిదా.? లేకపోతే ప్రెస్‌మీట్లకే పరిమితమైతే బెటరా అనే డైలమాలో ఉన్నారట కారు పార్టీ ముఖ్యనేతలు. 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు గులాబీ బాస్ హాజరవుతారన్న టాక్ వినిపిస్తోంది. దీంతో ఈ సారి అసెంబ్లీ సెషన్ రసవత్తరంగా జరగనుందని పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ సభకు వచ్చి చర్చల్లో పాల్గొంటారన్న ప్రచారం సామాన్య జనంలో క్యూరియాసిటీని పెంచుతోంది. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్నదానిపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కేసీఆర్ గౌరవానికి సభలో భంగం వాటిల్లే ఛాన్స్ ఉందని గులాబీ పార్టీ ముఖ్యనేతలు ఆవేదన చెందుతున్నట్లు తెలంగాణ భవన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కారు పార్టీ లీడర్ల ఆందోళనకు సీఎం రేవంత్ రెడ్డి మాట తీరే కారణమంటున్నారు. కేసీఆర్ పేరు వింటేనే సీఎం రేవంత్ రెడ్డి ఒంటికాలిపై లేస్తున్నారు. కేసీఆర్ పేరును ప్రస్తావించి మరీ విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు సీఎం. అంశం ఏదైనా కేసీఆర్ పేరును ప్రస్తావించి తీవ్రస్థాయిలో మండిపడుతూ వస్తున్నారు రేవంత్. అయితే సీఎం అడ్డూ అదుపు లేకుండా..కేసీఆర్‌ను విమర్శిస్తే ఆయన గౌరవానికి భంగం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు కంగారు పడుతున్నారట. రేవంత్‌కు కౌంటర్ ఇచ్చేందుకు మైక్ కట్ చేయకుండా కేసీఆర్‌కు మాట్లాడే అవకాశం ఇస్తారా లేరా అన్న డౌట్ కూడా వ్యక్తం చేస్తున్నారు గులాబీ పార్టీ నేతలు. కేసీఆర్‌ను అవమానించేందుకే అసెంబ్లీకి రావాలని పదే పదే సవాల్ విసురుతున్నారని, అందుకే బాస్ సభకు వెళ్తే బావుంటుందా..వెళ్లకపోవడమే మంచిదా అన్న ఊగిసలాటలో ఉన్నారట కారు పార్టీ లీడర్లు. అయితే కేసీఆర్ సభకు హాజరుపై పూర్తిస్థాయిలో క్లారిటీ లేదు. నందినగర్ నివాసం నుంచి సార్ ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు. దీంతో సభకు వస్తారా రారా అన్నది డౌటే. కానీ సభకు హాజరైతే మాత్రం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవాలని డిసైడ్ అయ్యారట గులాబీ బాస్. తనను అవమానించేలా మాట్లాడినా..అధికార పక్షం నేతలు నోరు జారినా..ఎక్కడా టెమ్ట్ కావొద్దని బీఆర్ఎస్ లీడర్లకు ఇండైరెక్ట్‌గా డైరెక్షన్స్ ఇచ్చారట. ఒకవేళ కాంగ్రెస్ నేతలు స్థాయి దిగజారి..తన పరువుకు నష్టం కలిగించేలా బిహేవ్ చేస్తే ఏం చేయాలో..తనకు తెలుసు అన్నట్లుగా నేతలతో చెప్పుకొచ్చారట కేసీఆర్. సభకు రావాలంటూ సవాల్ విసిరి..వ్యక్తిగత విమర్శలు చేశారని ఎక్స్‌పోజ్ చేసి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయాలనే వ్యూహం కూడా ఉందట. అందుకే ఈ సారి పరీక్ష మనకు కాదు..అధికార పక్షానికే అంటున్నారట గులాబీ బాస్. వాళ్ల ఓపిక..తీరిక..మనమ్ మాత్రం సబ్జెక్ట్ తోనే కొడుతాం..పాయింట్ టు పాయింట్ మాట్లాడుతాం..ఎవరేంటో ప్రజలే డిసైడ్ చేస్తారు..డోంట్ వర్రీ అంటూ లీడర్లకు దిశానిర్దేశం చేశారట కేసీఆర్. సార్ సభకు వెళ్తే చర్చలు..వాగ్వాదాలు ఎలా ఉంటాయో చూడాలి మరి.

# హైదరాబాద్ లో మరో జిల్లా..

హైదరాబాద్, జనవరి 1, (భారత శక్తి)

రిపాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త జిల్లాను ఏర్పాటు చేయనుంది. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో జిల్లాల పునర్విభజన ప్రక్రియను వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. పోలీస్ కమిషనరేట్ల పరిధులకు అనుగుణంగా జిల్లాల హద్దులను మార్చడం ద్వారా ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో మరో కొత్త జిల్లా ఏర్పాటు కానుంది. రాజధాని హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజనకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న మూడు పోలీస్ కమిషనరేట్లు నాలుగుగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీగా మారిన నేపథ్యంలో జిల్లాల హద్దులను కూడా కమిషనరేట్ల పరిధితో అనుసంధానం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 2027 జనగణన ప్రక్రియ ప్రారంభానికి ముందే అంటే వచ్చే ఏడాది జనవరి నాటికే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 16 మండలాలున్న హైదరాబాద్ జిల్లా పరిధిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలు, అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజిగిరి జిల్లాలో కలపనున్నారు. ఇప్పటివరకు బండ్లగూడ, బహదూర్‌పుర వరకే ఉన్న జిల్లా హద్దులు, ఇకపై శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాల వరకు విస్తరించనున్నాయి. అయితే ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంతవరకు ఉంటుందో, అంతవరకే హైదరాబాద్ జిల్లా కిందికి వస్తుంది. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధికి సమానంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హద్దులను ఖరారు చేయనున్నారు. రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో విలీనం కానున్నాయి. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్, కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా ఈ జిల్లా పరిధిలోకి వస్తాయి. అయితే, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జీహెచ్ఎంసీ పరిధికి బయట ఉండటంతో దీనిపై నిర్ణయం ఇంకా పెండింగ్‌లో ఉంది. విస్తారమైన భూభాగం, ఐటీ కారిడార్, పరిశ్రమలతో కూడిన రంగారెడ్డి జిల్లాను రెండుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐటీ సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండే ప్రాంతం 'అర్బన్ జిల్లా'గా మారుతుంది. కొత్తగా ఏర్పడిన 'ఫ్యూచర్ సిటీ' కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా మార్చనున్నారు. ఇందులో షాద్‌నగర్, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం వంటి మండలాలు ఉంటాయి. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలు ఉండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్ నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు దేశవ్యాప్తంగా 'హౌసింగ్ సెన్సస్' నిర్వహించాల్సి ఉన్నందున.. జనవరి లోపే ఈ జిల్లాల మార్పుపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. పోలీస్ స్టేషన్ పరిధి, జిల్లా కలెక్టరేట్ పరిధి ఒకే విధంగా ఉండటం వల్ల సామాన్య ప్రజలకు, శాంతిభద్రతల నిర్వహణకు సులువు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# నదిలో విషపదార్థాలు, రసాయనాలు

నల్గొండ, జనవరి 1 (భారత శక్తి)

తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో సాగు, వేలాది గ్రామాలకు తాగునీటిని కృష్ణా నది అందిస్తోంది. అంటే ఏకంగా రెండు రాష్ట్రాల ప్రజలకు జీవనాధారం కృష్ణానది. అలాంటి కృష్ణమ్మ జలాలు రోజురోజుకూ కాలుష్యనీరుగా మారుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నదీ పరీవాహక ప్రాంతాల్లో మురుగునీటిని యథేచ్ఛగా వదిలేయడం, రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా పారిశ్రామిక వ్యర్థాలు రసాయనాలు కలపడంతో కృష్ణా జలాలను



నేరుగా తాగడానికి సందేహ పడాల్సిన పరిస్థితి నెలకొంది. కొద్ది రోజులుగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 7 మండలాలు, 113 గ్రామాలకు తాగునీరు నిలిచిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. తక్షణమే కృష్ణా నదీ పరిరక్షణ, ప్రక్షాళన, కాలుష్య నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానికులు ఆందోళన చేస్తున్నారు. దీనిని గమనించిన మట్టపల్లి ప్రజలు, దేవాలయ సిబ్బంది, ఆలయ ధర్మకర్తలకు విషయం చెప్పడంతో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు సోషల్ మీడియా వైరల్ కావడంతో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలుషిత నీటి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హుటాహుటిన ఇరిగేషన్ శాఖ కోదాడ డివిజన్ ఎస్ఈ నాగభూషన్ కృష్ణ మట్టపల్లిలోని నదిని, నదిలోని నీటిని అధికారులతో పరిశీలించి నీటి శాంపిల్స్ సేకరించారు. అదే విధంగా నదిలో కలుషితమైన రసాయనాలను తొలగించేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారునదిలోని నీటిని ఇతర అవసరాలకు వాడుతున్నామని, ప్రస్తుతం మంచి నీటి కోసం బోరు నీటినే వాడుతున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. దీంతో బోరు నీరు కూడా కలుషితమయ్యేలా ఉన్నదని, తద్వారా చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చేపలు పట్టేం దుకు వెళితే నదిలో దుర్వాసన భరించలేకపోతున్నామని స్థానిక జాలర్లు చెప్పారు. కృష్ణానది కలుషితమవుతోన్న సమయంలో ఢ. జలాల పరిరక్షణ, ప్రక్షాళన కోసం తక్షణమే ఇరు రాష్ట్రాల అధికారులు చర్యలు చేపట్టాలని మట్టపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్రంలో సరైన మురుగు శుద్ధి కేంద్రాలు లేకపోవడం ఉన్నవి కూడా నిండిపోవడంతో పరిశ్రమల వ్యర్థాలను వైజాగ్ వరకు తీసుకెళ్లి సముద్రంలో కలపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది ఖర్చుతో కూడుకొని ఉండటంతో పరిశ్రమల అధికారులు మార్గమధ్యలోనే ప్రైవేటు వ్యక్తుల ద్వారా నదీ జలాల్లో కలిపేస్తున్నారనిఢ ఫలితంగా కృష్ణానది కాలుష్య నదిగా మారుతోందని తెలిపారు. దీనిపై అధికారులు దృష్టి సారించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని పర్యావరణ ప్రేమికులతో పాటు స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకు సాగునీరు తాగునీరు అందిస్తున్న కృష్ణమ్మ నీటిని కలుషితం చేయడం అత్యంత విషాదకరం. సూర్యాపేట జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రెండో యాదగిరిగుట్టగా పేరుపొందిన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయ ఒడ్డున కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో విష పదార్థాలు, కెమికల్స్ కలిపి వెళుతున్నారు అని స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ఈ ఘటనపై మంత్రి ఉత్తమ్ సార్ కఠిన చర్యలు తీసుకుని కృష్ణమ్మ నీటిని యధావిదంగా ఉండే విధంగా చూడాలని స్వామి వారి భక్తులుగా వేడుకుంటున్నాము.

# తేలని పంచాయితీ...

హైదరాబాద్, జనవరి 1, (భారత శక్తి)

గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో?మహానగర విస్తీర్ణం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్.డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది.విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి చర్చకు దారితీశారు బల్దియా బాస్.ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితేవిషయంలో రేవంత్ దూకుడు నిర్ణయాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు.ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట.అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట.జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# మున్సిపల్స్ సందడి...

హైదరాబాద్, జనవరి 1(భారత శక్తి)

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలైంది. పోలింగ్ కేంద్రాలు, వా ర్డుల వారీగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. తదనుగుణంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ కేం ద్రాల వారీగా ఓటర్లను విభజించే పనిలో ని మగ్నమయ్యారు. ముసాయిదా ఓటరు జా బితాను జనవరి ఒకటో తేదీన ప్రకటించాలనే ఈసీ ఆదేశాలకు అనుగుణంగా వ్యవ హరిస్తున్నారు. ఎన్నికల నిర్వహణకు ఎక్కువ సమయం లేకపోవడంతో వార్డుల పునర్విభజన జోలికి వెళ్లకుండా పాత వార్డుల ప్రకారమే నిర్వహించే అవకాశముంది.ఇదిలావుంటే మున్సిపల్ ఎన్నికలకు సై అంటున్న ఆశావహులు తమ ప్రయత్నాలను షురూ చేశారు. బరిలో ఉంటామని తెలిపేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఓటర్లను ఆకర్శించే పని లో పడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయి. సం గారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, ఆందోల్, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇస్నాపూర్, కోహీర్, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీలు ఉండ గా, మెదక్ జిల్లాలో రామాయంపేట, తూ ప్రాన్, నర్సాపూర్, మెదక్ ఉన్నాయి. అలాగే సిద్దిపేట జిల్లాలో గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల మున్సిపాలిటీలు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలు, వార్డుల వారీగా ఓటర్లతో కూడిన ము సాయిదా జాబితాను ఈనెల 31న ప్రకటించాలని ఎస్ఈసీ స్పష్టం చేసిం ది. దీంతో గడువులోపు జాబితా ఎలాగైనా సిద్ధం చేసే దిశగా మున్సిపల్ అధికారులు చర్యలు ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికల సమయం నాటి ఓటర్ల జాబితాలను రెవె న్యూ అధికారుల నుంచి తెప్పించుకున్నారు. జవవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో కమిషనర్ స మావేశం, 6న జిల్లా కేంద్రాల్లో ఎన్నికల అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. మొత్తంగా అభ్యంతరాలను పరిష్క రించి 10న తుది ఓటరు జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల వివరాలు వార్డుల వారీగా ప్రకటించనున్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు సిద్ధమవడం, అధికారులు కసరత్తు ప్రారంభించడంతో ఆశావాహులు సైతం తమ ప్రయత్నా లు షురూ చేశారు. రిజర్వేషన్లపై ఇంకా ఎ లాంటి స్పష్టత రానప్పటికీ, త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశ ముండటంతో పోటీకి సై అంటున్నవారు అంతర్గతంగా ప్రచారం మొదలు పెట్టారు. ఇందుకు సోషల్ మీడియాను ప్రధాన




అస్త్రంగా వాడుకుంటున్నా రు. రాజకీయ పార్టీల గుర్తుల ఆధారంగా జరిగే ఎన్నికలు కావడంతో తమ పార్టీల ప్రా ధాన్యతను చాటేలా సోషల్ మీడియా ప్రచా ర పర్వం మొదలెట్టారు. ఓటర్లను ఆకర్షించేలా పోస్టులు పెడుతున్నారు. అధికార కాం గ్రెస్, విపక్ష బీఆర్ఎస్ తమతమ ప్రభుత్వా లు చేసిన, చేస్తున్న అభివృద్ధి పనులను వివరించేలా పోస్టుల్లో పొందుపరుస్తున్నారు. నో టి ఫికేషన్ విడుదలైతే రాజకీయం మరింత వేడెక్కనుంది. అయితే ఎన్నికల నిర్వహణకు సమయం ఎక్కువగా లేకపోవడంతో వార్డు ల పునర్విభజన జరిగే అవకాశం ఉండదని అధికారులు చెబుతున్నారు.

# మెదక్ లో ఇండస్ట్రియల్ జోన్

మెదక్, జనవరి 1,(భారత శక్తి) )మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. రూ. 1,000 కోట్ల పెట్టుబడితో 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. వీటిలో 36 ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ద్వారా స్థానిక యువతకు 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.తెలంగాణను పారిశ్రామిక హబ్‌గా మార్చే దిశగా మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కు కీలక కేంద్రంగా మారుతోంది. ఇక్కడ దాదాపు రూ. 1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు.కొండాపూర్ పారిశ్రామికవాడలో మొత్తం 64 పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వీటిలో ఇప్పటికే 36 పరిశ్రమలు తమ భవన నిర్మాణాలు, యంత్రాల అమరికను పూర్తి చేసుకున్నాయి. ఇవి కార్యకలాపాలు ప్రారంభిస్తే, స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తక్షణమే 5,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. మిగిలిన 28 పరిశ్రమలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయని, అవి కూడా పూర్తయితే ఉపాధి సంఖ్య రెట్టింపు అవుతుందని పేర్కొన్నారుపరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం జరగకూడదని మంత్రి అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక అవసరాలకు సరిపడా విద్యుత్తును సరఫరా చేయడంలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులను నెల రోజుల్లోగా పరిష్కరించాలని టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతులు సులభమవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం చూపిస్తున్న చొరవ పట్ల కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు కె. శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను త్వరగా మంజూరు చేయడం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ఉన్నామని వారు తెలిపారు.హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం, జాతీయ రహదారుల అనుసంధానం మెరుగ్గా ఉండటంతో మెదక్ జిల్లా పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే ఉన్న ఫార్మా, ఇంజనీరింగ్ రంగాలతో పాటు కొత్తగా వస్తున్న ఈ 64 పరిశ్రమలు జిల్లా ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. ప్రభుత్వం కూడా 'సింగిల్ విండో' సిస్టమ్ ద్వారా పరిశ్రమలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండటంతో కొండాపూర్ ప్రాంతం త్వరలోనే ఒక మేజర్ ఇండస్ట్రియల్ జోన్‌గా అవతరించనుంది.

# 8 రోజుల్లో 3 పార్టీలు... చివరకు పవార్ పార్టీ టిక్కెట్

ముంబై, జనవరి 1 (భారత శక్తి)

మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర రాజకీయాల్లో చిత్ర విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల కోసం బీజేపీకి షాకిస్తూ శరద్ పవార్, అజిత్ పవార్ ఒక్కటి కావడం.. దేశవ్యాప్తంగా తీవ్ర ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ దక్కించుకోవడమే లక్ష్యంగా ఓ నాయకుడు ఏకంగా 3 పార్టీలు మారారు. అయితే అది కూడా కేవలం ఎనిమిది రోజుల వ్యవధిలోనే కావడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. థానే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ ఆసక్తికర ఉదంతం వెలుగులోకి వచ్చింది.నేరచరిత్ర కలిగిన మయూర్ షిండే అనే వ్యక్తి.. కేవలం 8 రోజుల వ్యవధిలోనే 3 రాజకీయ పార్టీల జెండాలు మార్చేశారు. డిసెంబర్ 22వ తేదీ వరకు ఏకనాథ్ షిండే నేతృత్వంలోని షిండే శివసేన పార్టీలో ఉండేవారు. అయితే థానే మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాకపోవడంతో.. డిసెంబర్ 23వ తేదీన బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు రవీంద్ర చవాన్ సమక్షంలో కమలం పార్టీలో చేరారు.సావర్కర్ నగర్ (వార్డు నంబర్ 14) నుంచి బీజేపీ తరఫున తనకు టికెట్ వస్తుందని ఆశించినప్పటికీ భంగపాటే ఎదురైంది. బీజేపీలో మయూర్ షిండేకు నిరాశ ఎదురవడంతో.. నామినేషన్ల చివరి రోజైన డిసెంబర్ 30వ తేదీన హుటాహుటిన అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎట్టకేలకు ఎన్సీపీ తరఫున ఆయనకు అభ్యర్థిత్వం ఖరారైంది.

అయితే మయూర్ షిండేపై అనేక తీవ్రమైన నేరాలు ఉండటం గమనార్హం. హత్య, హత్యాయత్నం, దోపిడీ వంటి అనేక కేసులు ఉండటంతోపాటు.. గతంలో మకోకా (ఎంసీఓసీఏ) చట్టం కింద కూడా విచారణను ఎదుర్కొన్నారు. గతంలో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన కీలక నేత సంజయ్ రౌత్‌ను బెదిరించిన కేసులో మయూర్ షిండే అరెస్ట్ కూడా అయ్యారు. కాగా.. థానే మున్సిపల్ కార్పొరేషన్‌లోని 131 స్థానాలకు జనవరి 15వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 40 స్థానాల్లో.. షిండే శివసేన 87 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్, అజిత్ పవార్ ఎన్సీపీ స్వతంత్రంగానే బరిలోకి దిగుతున్నాయి.

## ధురంధర్ మూవీలో మార్పులు

న్యూఢిల్లీ, జనవరి 1,(భారత శక్తి)

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ చిత్రంగా రికార్డు సృష్టించిన ఈ సినిమాను, కొన్ని కీలక మార్పులతో ఇవాళ థియేటర్లలో రీ-రిలీజ్ చేశారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు చిత్రంలో వివాదాస్పదంగా మారే అవకాశం ఉన్న 'బలోచ్' అనే పదాన్ని మ్యూట్ చేసినట్లు సమాచారంచిత్రంలో కొన్ని పదాలను, డైలాగులను తొలగించాలని కేంద్రం చిత్ర బృందానికి సూచించింది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్లు నిన్న (డిసెంబర్ 31) దేశవ్యాప్తంగా ఉన్న థియేటర్ యాజమాన్యాలకు ఈ-మెయిల్స్ పంపారు. పాత ప్రింట్ స్థానంలో మార్పులు చేసిన కొత్త డిజిటల్ సినిమా ప్యాకేజీని (ఆఅఖ) డౌన్‌లోడ్ చేసుకుని, జనవరి 1 నుంచి ప్రదర్శించాలని కోరారు. ఇందులో రెండు పదాలను మ్యూట్ చేయగా, ఒక డైలాగ్‌ను మార్చారు. మ్యూట్ చేసిన పదాల్లో ఒకటి పాకిస్థాన్‌కు సంబంధించిన 'బలోచ్' కాగా, రెండో పదం, మార్చిన డైలాగ్ వివరాలు ఇంకా తెలియరాలేదు.'ఉరి: ది సర్జికల్ స్ట్రైక్' దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ చిత్రం పాకిస్థాన్ సామాజిక ఘర్షణలు, ఉగ్రవాదానికి, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య ఉన్న సంబంధాల నేపథ్యంలో సాగుతుంది.

# హామీల అమల కోసం కసరత్తు

హైదరాబాద్, జనవరి 1, (భారత శక్తి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతుంది. అయితే ఇచ్చిన హామీలు ఎంత మేరకు అమలు చేసిందన్న దానిపై కేవలం ఉప ఎన్నికల ఫలితాల ఆధారంగా చూడలేం. ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి సాధారణ ఎన్నికల సమయానికి బయటపడుతుంది. రెండేళ్లలో సిక్స్ గ్యారంటీలను అమలు చేశామని చెప్పుకుంటున్నా ప్రజల్లో మాత్రం పెద్దగా అనుకూలత ప్రభుత్వం పట్ల లేకపోవడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే కాంగ్రెస్ మరో పదేళ్ల పాటు అధికారంలో ఉంటుందని చెబుతున్నారు. తానే ముఖ్యమంత్రిని అని కూడా ప్రకటించుకున్నారు. కానీ 1995 నుంచి నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, 2014 తర్వాత విభజన జరిగిన తెలంగాణలోనూ రెండుసార్లు ఒకే ప్రభుత్వం ఏర్పాటైంది. కానీ ప్రజలు ఆ ప్రాతిపదికగా ఓటు వేస్తారనుకోవడం మాత్రం అనుకోవడం ఖచ్చితంగా అత్యాశే అవుతుంది. 2028 లో తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరగాల్సిన సమయంలో 2026లోకి మరికొద్ది గంటల్లో అడుగు పెట్టబోతున్నాం. అంటే చివరి ఏడాది ఎన్నికల సంవత్సరం. ఏం చేసినా రేపటి నుంచి రెండేళ్లు మాత్రమే రేవంత్ సర్కార్ కు సమయం ఉంది. ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, వారికి దూరమవ్వాలన్నా ఈ 2026 మాత్రం కీలకం అని చెప్పాలి. ఇప్పటి వరకూ అయితే పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల పెద్దగా వ్యతిరేకత లేదు. లోపల ఉన్న ప్పటికీ నేతలు బయటపడటం లేదు. అయితే 2026 పార్టీ పరంగా కూడా రేవంత్ రెడ్డి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి.మరొకవైపు సంక్షేమ పథకాలను వివిధ కారణాలతో అందరికీ అందించలేకపోతున్నారు. గతంలో మాదిరిగా అవినీతి ఆరోపణలు పెద్దగా వినిపించకపోయినప్పటికీ పాలనలో అసంతృప్తి మాత్రం స్పష్టంగా కనపడుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరొకవైపు సెంటిమెంట్ తో ప్రత్యర్థులు ఎన్నికల బరిలోకి దిగే అవకాశముంది. ఈసారి బీసీల ఓటు బ్యాంకు ఏ పార్టీ గెలుపునకు అయినా కీలకంగా మారనుండటంతో 2026లో రేవంత్ సర్కార్ తీసుకునే ప్రతి నిర్ణయమూ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించక మానదు. అలాగే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో మిగిలిపోయిన వాటిని కూడా ఈ ఏడాది అమలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే పార్టీకి నష్టం చేకూరే అవకాశముంటుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ సర్కార్ కు ఈ ఏడాది అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలత పెరుగుతుందా? అన్నది తేలనుంది.

## వణికిస్తున్న ప్రళయ్...

న్యూఢిల్లీ, జనవరి 1, (భారత శక్తి)

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఒడిశా తీరంలో మరో అద్భుతమైన విజయాన్ని సాధించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రళయ్ క్షిపణులను ఒకే లాంచర్ ద్వారా వెంటవెంటనే విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని అబ్దుల్ కలాం ద్వీపం నుంచి జరిగిన ఈ సాల్వో ప్రయోగంలో రెండు క్షిపణులు అతి తక్కువ సమయంలో ఒకదాని తర్వాత ఒకటి దూసుకెళ్లాయి. యూజర్ ఎవాల్యూయేషన్ ట్రయల్స్‌లో భాగంగా నిర్వహించిన ఈ పరీక్షలో రెండు క్షిపణులు నిర్దేశిత మార్గంలో ప్రయాణించి అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించాయి.ఒకే లాంచర్ నుంచి ఇలా వెంటవెంటనే క్షిపణులను ప్రయోగించే సామర్థ్యం యుద్ధ సమయంలో శత్రువుల రక్షణ వ్యవస్థలను ధ్వంసం చేయడానికి ఎంతో కీలకం కానున్నాయి. ఈ విజయంపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది భారత సైన్యం, వైమానిక దళం యుద్ధ సామర్థ్యాన్ని మరో స్థాయికి తీసుకెళ్తుందని కొనియాడారు.

ప్రళయ్ క్షిపణి ప్రత్యేకతలుఈ ప్రళయ్ క్షిపణి ఉపరితలం నుంచి ఉపరితలానికి ప్రయోగించే పాక్షిక బాలిస్టిక్ క్షిపణి.

150 కిలోమీటర్ల నుంచి 500 కిలోమీటర్ల దూరంలోని శత్రువుల లక్ష్యాలను ఇది సులువుగా ధ్వంసం చేయగలదు.

# అమరావతిపై జాతీయ మీడియా స్టోరీలు

విజయవాడ, జనవరి 1 (భారత శక్తి) 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది.దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి.రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది.

# పేదల ఇళ్లకు 'హైడ్రా' భరోసా!

## గాజులరామారంలో నివాసాలకు మినహాయింపు –ప్రభుత్వ భూమి పరిరక్షణకు కంచె నిర్మాణం –వదంతులు నమ్మవద్దు: కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడి.

హైదరాబాద్, జనవరి01 (భారత శక్తి):



నగరంలోని పేదల నివాసాలకు ఎటువంటి ముప్పు లేదని, వారి ఇళ్లను హైడ్రా కూల్చివేయబోదని కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం (సర్వే నంబరు 307)లో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇక్కడ నివాసం ఉంటున్న పేద ప్రజలతో నేరుగా మాట్లాడి వారికి భరోసా కల్పించారు. ఇప్పటికే నిర్మించుకున్న ఇళ్లను మినహాయించి, మిగిలిన ఖాళీ ప్రభుత్వ భూమిని ఆక్రమణలకు గురికాకుండా కాపాడతామని పేర్కొన్నారు.

హైడ్రా పేరుతో ఎవరైనా బెదిరింపులకు లేదా మోసాలకు పాల్పడితే నేరుగా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. "పేదలెవరూ ఆందోళన చెందవద్దు.. వదంతులు నమ్మి భయాందోళనకు గురికావద్దు" అని ఆయన భరోసా ఇచ్చారు. నివాస ప్రాంతాలను వదిలేసి, మిగిలిన ప్రభుత్వ భూమి చుట్టూ కంచె వేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో అక్కడ కొత్తగా అక్రమ నిర్మాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

అంబీర్ చెరువు వ్యాపారులకు పునరావాసం

ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు పరిరక్షణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిరువ్యాపారులను అక్కడి నుంచి తరలించాలని కమిషనర్ నిర్ణయించారు. అయితే, వారికి ఉపాధి దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించాలని అధికారులను ఆదేశించారు.

దుర్వాసన నుంచి విముక్తి: చెరువులో మాంసం వ్యర్థాలు వేయడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాలు దుర్గంధంగా మారుతున్నాయని స్థానికులు చేసిన ఫిర్యాదుపై ఆయన స్పందించారు.

చెత్త తొలగింపు: ఇప్పటికే చెరువు పరిసరాల నుంచి 150 లారీల చెత్తను హైడ్రా సిబ్బంది తొలగించారు.

క్రమబద్ధీకరణ: చిరువ్యాపారుల కోసం ప్రత్యేకంగా ఒక చోట స్థలం కేటాయించి, వారు అక్కడ వ్యాపారాలు సులభంగా చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఏసీపీ ఉమామహేశ్వర్‌తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# రాక్ టౌన్ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి: డిప్యూటీ కమిషనర్‌కు కాలనీ అసోసియేషన్ విన్నపం



నాగోల్, జనవరి 01(భారతశక్తి ): నాగోల్ సర్కిల్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీ అభివృద్ధికి, కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రాక్ టౌన్ కాలనీ అసోసియేషన్ కోరింది. నాగోల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ప్రధాన సమస్యలు అధికారుల దృష్టికి.. ఈ సందర్భంగా కాలనీలో ఎదురవుతున్న పలు సమస్యలను అసోసియేషన్ సభ్యులు డిసి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగాశానిటేషన్ మెరుగుదల: కాలనీలో పారిశుధ్య నిర్వహణ ఆశించిన స్థాయిలో లేదని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

సిబ్బంది పెంపు: ప్రస్తుతం ఉన్న స్వీపర్ల సంఖ్య సరిపోవడం లేదని, వారి సంఖ్యను పెంచి సకాలంలో కాలనీ వీధులను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మౌలిక సదుపాయాలు: కాలనీ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి, సివిల్ పనులను త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అధికారి సానుకూల స్పందన సమస్యలను ఓపికగా విన్న డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. కాలనీ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రాధాన్యతని, పారిశుధ్య లోపాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాక్ టౌన్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి, సెక్రటరీ జైపాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మణిపాల్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి, సంపత్ కుమార్, పి. వెంకట్ రెడ్డి, బి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని అధికారులకు తమ మద్దతును తెలిపారు.

# వాటర్ గ్రిడ్ పనులను తక్షణమే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, జనవరి 01(భారత శక్తి) : చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల నియోజకవర్గ గ్రామాలకు తాగునీరందించే వాటర్ గ్రిడ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత నీటిపారుదల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పులివెందుల వాటర్ గ్రిడ్ పనుల పురోగతిపై రెవెన్యూ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ ప్రాజెక్టు మేనేజర్ లతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఎలాంటి కొరత లేకుండా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పులివెందుల వాటర్ గ్రిడ్ పథకం ద్వారా తాగునీటి సదుపాయం, అలాగే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించి ప్రాజెక్టు పనులను కూడా దాదాపు పూర్తి చేసి నిర్వహణలోకి తీసుకురావడం జరిగిందన్నారు.

ఈ మొదటి వరంలోపే పులివెందుల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సమృద్ధిగా తాగునీరు అందేలా పెండింగ్ లో ఉన్న తాగునీటి సరఫరా పనులను తక్షణమే పూర్తి చేసి ప్రారంభోత్సవంకు సిద్ధం చేసేలా దృష్టి సారించాలన్నారు. అందుకు సంబంధించి చేపట్టాల్సిన పనులకు ఇంకా ఏవైనా అవసరమైన వనరులను సమకూర్చుకుని తక్షణమే పూర్తి చేయాలన్నారు.

కాగా కేంద్ర జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా.. రూ.480 కోట్ల వ్యయంతో చేపట్టిన వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 109 గ్రామ పంచాయతీలలోని 299 గ్రామాలలోని 5.36 లక్షల జనాభా తోపాటు 7 రకాలైన ప్రభుత్వ విద్యా సంస్థలకు అవసరమైన 135 ఒఖఅఆ ల మంచి నీటిని నిరంతరాయముగా నీరు అందించే ఉద్దేశ్యంతో పులివెందుల వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో 1 ఇంటెక్ వాల్, 188 ూఉఃూఖీ ల నిర్మాణము, 6 ూఉఃఃఖీ,.7 ఉఃూఖీ, 10 ఉఃఃఖీ లు అలాగే 65 ఓఒఆ, 14 మధ్యంతర సంప్ లు కలిపి మొత్తం 225 నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికి 200 లకు పైగా నిర్మాణాలు పూర్తి చేయడమైందన్నారు. ఈ ప్రాజెక్టు కు సంబంధించి దాదాపు 2000 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేయడం ద్వారా ఇంటింటికి పార్నపల్లె నీటిని కుళాయి కనెక్షన్ ద్వారా తాగునీటిని అందించనుంది. కాగా ఈ పనులను డిసెంబర్ మాసం చివరి నాటికి పూర్తి కావాల్సి ఉంది. ఇంకా కొద్దిమేర పెండింగ్ లో ఉన్న ఫినిషింగ్ పనుల అసంపూర్తిపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ నెల మొదటి వారంలో అసంపూర్తి పనులను తక్షణమే పూర్తి చేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, ఈఈ శ్రీనివాసులు, డీఈఈలు కిరణ్ కుమార్ రెడ్డి, అంజలీ దేవి, ఎంఈఐఎల్ ప్రాజెక్టు మేనేజర్ రవికుమార్, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 1 (భారత శక్తి): అదిలాబాద్ జిల్లా ప్రజలందరికీ జిల్లా యంత్రాంగం తరపున హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.

2026 సంవత్సరం ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగజేసి, అన్ని రంగాలలో పురోగతిని తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ప్రజలు, అధికారులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఇంచార్జి జిల్లా పౌర సంబంధాల అధికారి



(డీపీఆర్ఓ) విష్ణువర్ధన్ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



గురువారం హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ

# రవీంద్ర భారతిలో శ్రీ విశ్వ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పీఠాధి పతి శ్రీ శ్రీ శ్రీ కాతేంద్ర సరస్వతి



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జనవరి 01: రవీంద్ర భారతిలో శ్రీ విశ్వ కల్యాణ మహోత్సవ కార్యక్రమం శాంతికృష్ణ సేవాసమితి గిన్నిస్ బుక్ రికార్డ్ వారి ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైదరాబాద్ లో జరిగిన ఉత్సవంలో పిఠాది పతి శ్రీ శ్రీ శ్రీ కాతేంద్ర సరస్వతి పాల్గొన్నారు. వివిధ పిఠాది పతులు ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనచారి మాట్లాడుతూ, గురువారం జరుగుతున్నటువంటి విశ్వకళ్యాణం పన్నెండు దేశాల్లో లైవ్ పెట్టిన శాంతి కృష్ణ 1118 సార్లు కల్చరల్ ప్రోగ్రామ్స్ విదేశాల్లో చేసిన సేవా కార్యక్రమం గుర్తింపు పొంది గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించడం సామాన్యమైన మాట కాదన్నారు. విశిష్ట అతిథి తిరుపతిలో వ్యాఖ్యత మాధురి ఆదిత్య శర్మ మాట్లాడుతూ, విశ్వ సృష్టి కారణం విశ్వకర్మనే అంటూ ఆది అంతమే లేనిరూపం విశ్వ కర్మ భగవానులు సర్వం సృష్టించగలవారు. కానీ ఆయణ రూపాతీతుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు అడ్వ కేట్స్, హైకోర్టు లాయర్స్, కామారెడ్డి నుండి శ్రీ రామకృష్ణ వైదిక ధర్మ పీఠం చైర్మన్ విశ్వ జ్యోతిర్లింగ పిఠాది పతులు శిష్యులు శీర్ల వంచ కృష్ణ మాచార్యులు వారి శిష్యబృందం దాదాపు పది జిల్లాల నుండి కవులు పండితులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటించి రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం: జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 1(భారత శక్తి) : ట్రాఫిక్ రూల్స్ పాటించి జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పిలుపునిచ్చారు.

గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



తన ఛాంబర్లో జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా రవాణా శాఖ ఆద్వర్యం లో ప్రచురించబడిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్లు, కరపత్రాలను అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలని పేర్కొన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలని చెప్పారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

నిర్లక్ష్యముగా, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఆర్ డి ఓ వెంకటేష్, ఆర్ టి ఓ శ్రీనివాస్, ఏ.ఎం. వి.ఐ. వినోద్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి

## : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 01(భారత శక్తి): పారిశ్రామికంగా విస్తృతమైన వనరులు, ఉపాధి అవకాశాలున్న కడప జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి పరిశ్రమల ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలను కల్పించేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు ఆయన పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావాలన్నారు. పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఆ దిశగా జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను, పెట్టుబడి దారులకు అవకాశాలు కల్పించాలన్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి



అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లు కూడా సహకరించాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక నూతన పారిశ్రామికవేత్తల ఆర్థిక ఎదుగుదలకు పలురకాల ప్రోత్సాహక రాయితీలు అందిస్తోందన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న రాయితీ మొత్తాన్ని కూడా ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తోందన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటవుతున్న పారిశ్రామిక వాడలో మౌలిక వసతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశ్రామికవేత్తలకు సహాయ సహకారాలు అందించాలన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు.కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబంధించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.

అంతకుముందు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జీఎం చాంద్ బాషా సంబందిత వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సమావేశంలో ఏపీఐఐసీ జెడ్ఎం శ్రీనివాసమూర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ జనార్ధన, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నా రావు, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, అగ్నిమాపక డిడిఆర్ఎఫ్ అధికారులు, డిటిఓ అధికారులు, వాణిజ్య పన్నుల శాఖ, ఏపీఎస్ పిడీసీఎల్ శాఖల అధికారులు, ఏపీఐఐసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

వై ఎస్ ఆర్ కడప,జనవరి 01(భారత శక్తి) : నూతన



ఆంగ్ల సంవత్సరం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు అని జిల్లా ఇంఛార్జి మంత్రి మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు . నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో అందరూ సంతోషంతో జీవించాలని మంత్రి ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రతా చర్యల ఆంక్షలను కఠినతరం చేయాలి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 01 (భారత శక్తి): ప్రజల ప్రాణ భద్రత కోసం.. చేపడుతున్న రోడ్డు భద్రత చర్యల ఆంక్షలను మరింత కఠినతరం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని విసి హాలులో జిల్లా ఆర్అండబి శాఖ ఆధ్వర్యంలో జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఎన్ఫోర్స్మెంట్ చర్యలను కఠినతరం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నగరంలోని ప్రధాన రోడ్లపై యువత బైకు రైడింగ్ విన్యాసాలను చేసే అవకాశం ఉన్నందున.. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి కేసులు ఫైల్ చేయాలన్నారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. ప్రజల ప్రాణ భద్రతే ధ్యేయంగా చర్యలు చేపట్టాలన్నారు.

యువతకు వాహనాలను కొనిచ్చే తల్లిదండ్రులు కూడా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయాలని సూచించారు. పరిమిత వేగం, రోడ్లపై బాధ్యతగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తూ.. రోడ్డు భద్రతా, ప్రమాదాలను అరికట్టడంలో తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యతను స్వీకరించాలన్నారు.

ముఖ్యంగా ప్రధాన రహదారుల్లో ఎక్కడైతే అనధికారికంగా డివైడర్లను బ్రేక్ చేసి.. వాహన ప్రమాదాలకు అవకాశం కల్పిస్తున్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో ఆవసరమైన చోట్ల మాత్రమే యు టర్న్ స్పాట్



లను ఉంచాలని, అలాగే అనవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లను వెంటనే తొలగించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.

రియల్టర్లు, రాజకీయ ప్రమేయాలకు స్పందించకుండా రోడ్డు భద్రతా ఆంక్షలను కఠినతరం చేయాలన్నారు. ఎన్ఫోర్స్ మెంట్ నిర్లక్ష్యం వల్ల ఎక్కడయినా ప్రమాదాలు సంభవిస్తే సహించేదిలేదని సంబందిత ఇంజనీరింగ్, ఎన్ఫోర్స్ మెంట్ అధికారులపై కూడా చర్యలు తప్పవన్నారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై తాజాగా జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు.

రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యంగా విద్యా సంస్థల వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు, అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కాంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. మలుపుల వద్ద బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్ల సౌకర్యార్థం అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు.


ఏపీఎస్ ఆర్టీసీ, అన్ని ప్రయివేట్ బస్సులు, స్కూల్ బస్సులు ఖచ్చితంగా ఇన్ సైడ్, ఔట్ సైడ్ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.

అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, పరిమితికి మించి ఆటోలు నడపడం, బస్సులు ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై.. కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్, పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్ జిల్లా సరిహద్దుల చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు.

పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్, అధిక జన సంచార ప్రాంతాల్లో రోడ్డు భద్రతా చర్యల్లో ఆయా మున్సిపల్ కమిషనర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజల ప్రాణ భద్రత కోసం రూల్స్ అతిక్రమించే వారిపై ఫైన్లు, కేసులు నమోదు చేయాలన్నారు.

అన్ని విద్యా సంస్థల్లో రహదారుల భద్రతకు అవసరమైన నియంత్రణ చర్యలు, అత్యవసర సహాయక చర్యలు, నియమ నిబంధనలు మొదలైన వాటిపై అవగాహన కల్పించాలన్నారు. సినిమా థియేటర్లలో.. లఘు చిత్రాల ద్వారా అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ హెగ్డే, కమిటీ మెంబర్ కన్వీనర్ ఉ ఆర్ ఉబి ఎస్.ఈ. భాస్కర్ రెడ్డి, డిటీసీ వీరరాజు, మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, కమిటీ సభ్యులైన రోడ్ సేఫ్టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జి.వి రమణ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బి శాఖ అధికారులు, విద్యుత్ శాఖల ఎస్.ఈ.లు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 01 :

నూతన సంవత్సరం సందర్భంగా సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో సంగారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కొత్త సంవత్సరం సంగారెడ్డి జిల్లా ప్రజలందరికీ శుభప్రదంగా, విజయవంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత తనిఖీలు

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జనవరి 01: జిల్లాలో ఆటో రిక్షాలు, ఇతర వాహనాలలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత తనిఖీలుణించే విద్యార్థుల భద్రతను ముఖ్యంగా పరిగణలోకి తీసుకుని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా రవాణా అధికారి ఆదేశాల మేరకు గాంధారి ప్రాంతంలో ఆటో రిక్షాలు, మినీ క్యాబ్‌లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కామారెడ్డి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారీ మధుకర్ గుర్తించి సీజ్ చేశారు.

ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు 30 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

అదేవిధంగా, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను



పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రహదారి భద్రతా నియమాలను కట్టుబాటుగా పాటించేలా రవాణా శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి: సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి డిమాండ్

మణుగూరు,జనవరి 01(భారతశక్తి): మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మణుగూరు మండల విద్యాశాఖ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు సకాలంలో పడకపోయినా వంట




చేస్తున్నారని వారి ఆర్థిక ఇబ్బందులు అర్థం చేసుకొని ప్రభుత్వం వారికి రావలసిన 8 నెలల పెండింగ్ వేతనాలు, ఆరు నెలల కోడిగుడ్లు బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నూతన సంవత్సరం వేడుకలు కూడా మధ్యాహ్న భోజన కార్మికుల కుటుంబాల్లో లేకుండా పోయాయన్నారు. క్యాలెండర్లో డేటు మారుతుంది తప్ప కార్మికుల బతుకుల్లో మార్పు రావడం లేదన్నారు. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించి ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు, నైనారపు నాగేశ్వరరావు, మిడ్ డే మిల్స్ మండల అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి ఎన్ శైలజ, కోశాధికారి కాకా సరిత, మునెమ్మ, శాంతి, సదలమ్మ,సీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగురు, జనవరి 01 (భారతశక్తి): మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంఖుస్థాపనలు చేశారు. పట్టణ ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. కోటి పది లక్షల అంచనా వ్యయంతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనుల శ్రీకారం చుట్టారు. పీకే వన్ సెంటర్, విటల్ రావు నగర్, శ్రీరామ్ నగర్ బస్తి, గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో శంఖుస్థాపన చేసిన పనులు పూర్తయితే వర్షాకాలంలో ఏర్పడే నీటి నిల్వలు, మురుగు నీటి సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన వాతావరణం, మెరుగైన రవాణా సౌకర్యం, ఆరోగ్య భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే సూచించారు. స్థానిక ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అక్కడికక్కడే అధికారులను హెచ్చరిస్తూ పనుల్లో అలసత్వం చేస్తే సహించబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా, ప్రజలకే ప్రయోజనం చేకూరేలా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పేదల సంక్షేమంపై



తమ ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని పేర్కొంటూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఐదు లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా అందజేస్తామన్నారు. మాటలకే పరిమితం కాకుండా చర్యల ద్వారానే అభివృద్ధిని చూపిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవితం యొక్క ధ్యేయమని, ఎవరైనా, ఎలాంటి సమస్యతో అయినా తనను సంప్రదిస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఏఈ సత్యా , వర్క్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, అఖిల్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ శ్యామ్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సింగారం ఉ పసర్పంచ్ గాండ్ల సురేష్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా




## స్పిరిట్ ఫస్ట్ లుక్

గడియారం మిడ్నైట్ కొట్టగానే డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తన స్టైల్ చూపించాడు.. మాటలకన్నా మంటలే ఎక్కువ అన్నట్టుగా 'స్పిరిట్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ని వదిలాడు.. ప్రభాస్-త్రిప్తి దిమ్రీ జంటగా తెరకెక్కుతున్న ఈ హై వోల్టేజ్ మూవీ నుంచి తొలి చూపు బయటకొచ్చింది.. న్యూ ఇయర్ అంటే వంగా ఫ్యాన్స్‌కి పండుగే అని మరోసారి రుజువు! రన్‌బీర్ కపూర్ 'యానిమల్'కి న్యూ ఇయర్ టీజింగ్ చేసినట్టే.. ఇప్పుడు 'స్పిరిట్'తోనూ అదే రిపీట్.. పోస్టర్ చూస్తే సోషల్ మీడియాలో ఒక్కసారిగా 'యానిమల్' ఫీలింగ్‌నే ట్రెండ్ చేస్తోంది.. ఫిల్టర్ లేని రా, రఫ్, రక్తం వాసన వచ్చే వంగా మార్క్ స్పష్టంగా కనిపిస్తోంది..! షర్ట్ లేని ప్రభాస్.. కెమెరాకు వెనుక వైపు నిలబడి.. భుజం, వెన్ను, చేతులపై స్పష్టంగా కనిపించే గాయాలు, బ్యాండేజీలు.. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో పూర్తిగా మాస్ మూడ్.. నెటిజన్లకు వెంటనే గుర్తొచ్చేది 'యానిమల్'లో రన్‌బీర్ కపూర్ లుక్..! ఒక చేతిలో మద్యం గ్లాస్ పట్టుకున్న ప్రభాస్.. మరోవైపు అతడి సిగరెట్‌కు నిప్పు పెట్టే త్రిప్తి దిమ్రీ.. ఈ ఒక్క ఫ్రేమ్‌తోనే క్యారెక్టర్ల మధ్య ఇంటెన్సిటీ ఏ రేంజ్‌లో ఉందో చెప్పేసింది.

## ట్రైలర్‌తో క్లారిటీ

తమిళ స్టార్ హీరో విజయ్ టైటిల్‌పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం జన నాయకుడు. హెచ్. వినోద్ తెరకెక్కిస్తున్న ఈ మూవీలో పూజా హెగ్డే కథానాయిక. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగులో విజయవంతమైన భగవంత్ కేసరి మూవీకి రీమేక్ గా దీన్ని తీర్చిదిద్దుతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. కానీ ఇప్పటి వరకూ ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఈ క్రమంలో దీనిపై తాజాగా స్పందించిన డైరెక్టర్‌తాను ఈ విషయాన్ని ధ్రువీకరించనని.. అదే విధంగా కొట్టిపారేయనని వెల్లడించాడు. ఇక ఇదే విషయమై భగవంత్ కేసరి తీసిన తెలుగు దర్శకుడు అనిల్ రావిపూడి స్పందిస్తూ.. విజయ్‌ని తాను రెండు మూడుసార్లు కలిశానని, తాము చాలా విషయాలు మాట్లాడుకున్నామని, జన నాయకుడు కథ ఏంటనేది ఆ సినిమా విడుదలైన తర్వాతే ప్రేక్షకులకు అర్థమవుతుందని చెప్పారు. విజయ్ ఇందులో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనున్నారు. జనవరి 2న ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


# టార్గెట్ 2026 ఇదేనా

సత్యభామ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన భామ కాజల్ అగర్వాల్. 'కన్నప్ప' మూవీతో ప్రేక్షకులను అలరించిన అమ్మడు నిత్యం సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్. తాజాగా ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా కాజల్ అగర్వాల్ తన ఇన్‌స్టాలో కొన్ని పిక్స్ షేర్ చేసింది. అందులో బెడ్ మీద గాగుల్స్ పెట్టుకొని స్టమక్ మీద ల్యాప్ ట్యాప్ పెట్టుకొని చేతిలో టీ కప్ పట్టుకున్న ఫొటోతో పాటు, చేతిలో మందు బాటిల్, గ్లాస్ పట్టుకున్న పిక్, మేకప్ చేయించుకుంటున్న ఫొటో, వాష్ బేసిన్ మీద కూర్చొని లిప్ స్టిక్ వేసుకుంటున్న పిక్, బ్లాక్ అవుట్ ఫిట్‌లో ఉన్న కిర్రాక్ ఫొటో షేర్ చేసింది. ఇక వాటికి.."2025 నాకు ఎంతో దయ చూపింది. కృతజ్ఞతతో నిండిన హృదయం, దృఢమైన సంకల్పం, అపారమైన ప్రేమతో 2026లోకి అడుగుపెడుతున్నాను." అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్త నెట్టింట వైరల్‌గా మారగా.. వీటిని చూసిన నెటిజన్లు ఏంటి 2026 ఇంత లేజీగా ఉండాలనుకుంటున్నావా అంటూ షాక్ అవుతున్నారు.












## 2026: జనవరి వినోదాలు.. ఇక ప్రతి వారం ఫుల్ మీల్సే..!

వినోదాల విందును పంచడానికి మరో ఏడాది సిద్ధమైంది. సరికొత్త చిత్రాలు సినీ ప్రియులను పలకరించడానికి వస్తున్నాయి. జనవరి మొదటి వారంలో బాక్సాఫీస్‌ను సఃకుటుంబానాం, వన వీర, సైక్ సిద్ధార్థ, 45, మార్క్, గత వైభవం, త్రిముఖ, నీల కంఠ, ఘంటసాల తదితర చిన్న చిత్రాలు పలకరించనుండగా, అసలు సందడి రెండో వారం నుంచి మొదలు కానుంది. ముఖ్యంగా సంక్రాంతికి సినిమాల జాతర కొనసాగనుంది.

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న హారర్ కామెడీ యాక్షన్ ఫాంటసీ ఫిల్మ్ 'ది రాజా సాబ్'. దాదాపు 15ఏళ్ల తర్వాత వింటేజ్ ప్రభాస్‌ను అభిమానులు చూడబోతున్నారు. ఇప్పటివరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. సినిమా మొత్తం ప్రభాస్ చుట్టూనే తిరుగుతుందని దర్శకుడు చెబుతున్నారు. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్‌ల గ్లామర్ సినిమాకు అదనపు ఆకర్షణ. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుంది. అదే రోజు మరో డబ్బింగ్ చిత్రం కూడా సందడి చేయనుంది. విజయ్ కథానాయకుడిగా హెచ్.వినోద్ దర్శకత్వంలో రాబోతున్న మూవీ 'జన నాయకుడు'. ఇదే తన చివరి చిత్రమని విజయ్‌కూడా ప్రకటించడంతో దీనిపైనా అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఆ మరుసటి రోజే అంటే జనవరి 10న 'పరాశక్తి'గా శివ కార్తికేయన్ అలరించనున్నారు. సుధా కొంగర దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీలో శ్రీలీల కథానాయిక. వైవిధ్యమైన కథాంశంతో ఈ మూవీ రానుంది.

**పండగ మూడు రోజులు సందడే సందడి..**



సంక్రాంతికి తెలుగు వారిని వినోదాల విందుతో అలరించడానికి ముచ్చటగా మూడు సినిమాలు ఒకదాని తర్వాత మరొకటి సందడి చేయనున్నాయి. జనవరి 12న చిరంజీవి 'మన శంకర వరప్రసాద్ గారు'విడుదల కానుంది. ఎంటర్‌టైన్‌మెంట్‌కు కేరాఫ్ అడ్రస్ అనిల్ రావిపూడి. అలాంటిది అగ్ర కథానాయకుడు చిరంజీవి ఆయన దర్శకత్వంలో నటిస్తుండటంతో దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంతేకాదు, నయనతార కథానాయిక కావడం, వెంకటేశ్ అతిథి పాత్రలో మెరవనుండటం ఈ సినిమాకు స్పెషల్ అడ్వాంటేజ్. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల' యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంది. ఇక 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అంటూ రవితేజ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు. ఇప్పటివరకూ మాస్, మసాలా మూవీలతో అలరించిన ఆయన కిశోర్ తిరుమల దర్శకత్వంలో నటిస్తున్నారు. ఆశికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలు. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి.

ఇక చివరిగా బ్యాక్ టు బ్యాక్ ఎంటర్‌టైనర్‌లు విడుదలవుతున్నాయి. అందులో ఒకటి నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరిల 'అనగనగా ఒక రాజు' జనవరి 14న ఈ చిత్రం రానుంది. కల్యాణ్ శంకర్ దర్శకుడు. వినోదాత్మక కథతో పాటు, భావోద్వేగాలను మేళవించి సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఇక ఈ సంక్రాంతికి తాను కూడా రెడీ అంటున్నారు శర్వానంద్. రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఆయన నటించిన 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలు.

**మరో వారమూ వినోదమే..**




దర్శకుడు తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః'. ఏఆర్ సజీవ్ దర్శకుడు. మలయాళంలో విజయవంతమైన 'జయ జయ జయ జయహే'ను స్ఫూర్తిగా తీసుకుని, పూర్తి తెలుగు నేటివిటీకి ముఖ్యంగా గోదావరి యాస, సంస్కృతితో... ఓ మంచి అనుభవాన్ని పంచేలా సినిమాను తీర్చిదిద్దారు. జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది.




## అందుకే సంక్రాంతికి వస్తున్నాం!

"సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం" అన్నారు కథానాయకుడు నవీన్ పొలిశెట్టి. ఆయన.. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో 'రాజు గారి పెళ్లి రిసెప్షన్' పేరుతో ఓ వేడుకని నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. "వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది" అన్నారు. "ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా" అంది నటి మీనాక్షి చౌదరి.

# డబ్బు విషయంలో.. ఈ పొరపాట్లు వద్దు!

**సానుకూల ఆలోచనలు సానుకూల ఫలితాల్నిస్తాయంటారు. మనం చేసే పనులు, ఎంచుకున్న లక్ష్యాల పరంగానే కాదు.. డబ్బుకూ ఈ సూత్రం వర్తిస్తుందంటున్నారు నిపుణులు. ఆర్థిక విషయాల్లో కొన్ని పొరపాట్లు చేయకుండా పాజిటివ్ మైండ్‌సెట్‌తో ఉండడం వల్ల డబ్బు సమస్యల్లేకుండా ముందుకు సాగడంతో పాటు భవిష్యత్తుకు ఆర్థిక భరోసా అందించచ్చంటున్నారు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి..**



**పోలికలొద్దు!**

కొంతమంది ప్రతి విషయంలో ఎదుటివారితో పోల్చుకుంటుంటారు. అవి వస్తువులైనా, మరేదైనా సరే.. తమకు ఉండి ఇతరులకు లేని వాటిని పక్కన పెట్టి.. ఇతరుల వద్ద ఉన్న వాటి పైనే దృష్టి పెడుతుంటారు. ఈ క్రమంలో తమ ఆర్థిక స్థోమతనూ లెక్క చేయరు. అవసరానికి మించి అప్పులు చేయడానికీ వెనకాడరు. దీనివల్ల డబ్బు వృథా అవడంతో పాటు మానసిక సంతోషం కూడా దూరమవుతుంది. కాబట్టి ఇతరులతో పోల్చుకోవడం మాని.. ఆర్థికంగా మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నామో ముందు పరిశీలించుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. అలాగే మనకొచ్చే ఆదాయాన్ని బట్టి.. ఖర్చులు, పొదుపుమదుపులు ప్లాన్ చేసుకుంటే అనవసరంగా అప్పులపాలు కావాల్సిన ముప్పు తప్పుతుంది. ఇలా ఉన్నంతలోనే సానుకూల ఆలోచనలు చేస్తే.. భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు ఎదురుకాకుండా జాగ్రత్తపడచ్చు.

**సాధ్యాసాధ్యాల్ని పరిశీలించాకే..!**

ఏ విషయంలోనైనా సరే.. ముందుగా మన ఆర్థిక పరిస్థితుల్ని బట్టి సాధ్యాసాధ్యాల్ని పరిశీలించుకోవాలంటున్నారు నిపుణులు. డబ్బు విషయంలో ఇదీ ఓ సానుకూల ఆలోచనే అంటున్నారు. ఉదాహరణకు మన స్థోమతకు తగ్గట్లుగా ఎంత పెద్ద ఇల్లు కొనాలో బేరీజు వేసుకోవడం, గొప్పలకు పోకుండా.. మన వద్ద ఉన్న డబ్బును బట్టే ఇంటీరియర్ చేయించుకోవడం, ఇతర వస్తువులు కొనుక్కోవడం మంచిది. ఫలితంగా ఎలాంటి సమస్యలు రావు.. తద్వారా ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా నెమ్మదిగా మన భవిష్యత్ లక్ష్యాలను పూర్తిచేసుకోవచ్చు.



**ఈ పొరపాట్లు వద్దు!**

డబ్బు విషయంలో కొంతమంది మహిళలు చేసే కొన్ని పొరపాట్లు కూడా ఆర్థికంగా వారిపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో డబ్బు వ్యవహారాలన్నీ తమ భర్తలు/ఇతర కుటుంబ సభ్యుల చేతుల్లో పెట్టడం, తమకంటూ ప్రత్యేకంగా పొదుపు మదుపులు చేసుకోకుండా.. భాగస్వామిపై ఆధారపడడం.. వంటివి మంచిది కాదంటున్నారు. నిజానికి ఇలాంటివన్నీ చిన్న విషయాలే అనిపిస్తాయి.. కానీ సమయం వచ్చినప్పుడు అనిపిస్తుంటుంది.. 'అప్పుడే జాగ్రత్తగా ఉంటే ఈ సమస్యలన్నీ వచ్చేవి కాదు కదా!' అని. కాబట్టి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఈ పొరపాట్లేవీ చేయకుండా.. ముందుగానే ప్లాన్ ప్రకారం సానుకూల ఆలోచనలతో ముందుకు సాగడం, తమకంటూ కొంత డబ్బు వెనకేసుకోవడం.. వంటివి చేస్తే భవిష్యత్తులో ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం రాదు.

**ప్రభావితం కావద్దు..!**


ఆర్థిక విషయాల్లో మనకంటూ సొంత ప్రణాళికలు, లక్ష్యాలున్నప్పటికీ.. ఇతరులు చెప్పే మాటలు, చేతలు ఒక్కోసారి మనల్ని ప్రభావితం చేస్తుంటాయి. స్థోమతకు మించి ఖర్చు పెట్టేలా, అనవసర జల్సాలకు ప్రేరేపించేందుకు కారణమవుతాయి. దీనివల్ల కూడా సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. కాబట్టి ఇలాంటి వ్యక్తుల మాటలు పట్టించుకోకుండా ఉండడంతో పాటు.. ఆర్థిక విషయాల్లో సానుకూల సలహాలిచ్చే వ్యక్తులుండేలా జాగ్రత్తపడడం, అలాంటి వారితోనే స్నేహం చేయడం, పాజిటివిటీని నింపే వాతావరణం ఉండేలా చూసుకోవడం.. ఇవన్నీ ముఖ్యమే అంటున్నారు నిపుణులు.



# జొన్నలతో మేలెంతో..!

**అధిక బరువుతో బాధపడేవారు దాన్ని తగ్గించుకోవడానికి వివిధ ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరు విపరీతమైన వర్కవుట్లు చేస్తే, మరికొందరు ఆహారపుటలవాట్లు మార్చుకుంటారు. ఇంకొందరైతే బరువు తగ్గాలని తిండి కూడా మానేస్తుంటారు. అయితే ఇలా నోరు కట్టేసుకొని బరువు తగ్గించుకునే బదులు కొన్ని రకాల చిరుధాన్యాలను ఆహారంలో చేర్చుకోవడం మేలంటున్నారు పోషకాహార నిపుణులు. ప్రత్యేకించి జొన్నలతో చేసిన వంటకాలను తరచుగా తీసుకోవడం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు. అంతేకాదు.. జొన్నలతో ఆరోగ్యపరంగా ఇతరత్రా అనేక ప్రయోజనాలున్నాయంటున్నారు నిపుణులు.**





* జొన్నల్లో గ్లూటెన్ ఉండదు. కాబట్టి ఇది మంచి ఆహారం.
* ఫైబర్ పుష్కలంగా ఉండే జొన్నలు జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తాయంటున్నారు నిపుణులు.
* ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయులను నియంత్రించడంలోనూ తోడ్పడతాయని చెబుతున్నారు.
* ప్రొటీన్లు సమృద్ధిగా ఉండే జొన్నల్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఎక్కువసేపు పొట్ట నిండుగా ఉండేలా చూసుకోవచ్చు. బరువు అదుపు చేసుకోవడానికి ఇదీ ఓ మార్గమే!
* వివిధ పోషకాలు పుష్కలంగా ఉండే జొన్నలు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు.
* రక్తనాళాల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయులను పెంచడంలో జొన్నలు సహకరిస్తాయట.
* ఇందులో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ కలిగి ఉండటం వల్ల శరీరంలో శక్తి స్థాయుల్ని పెంచడానికి కూడా తోడ్పడతాయని చెబుతున్నారు నిపుణులు.
* ఎన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. కొన్ని రకాల చిరు ధాన్యాల విషయంలో తమ శరీర తత్వాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని, సంబంధిత నిపుణుల సలహా మేరకే వీటిని ఆహారంలో చేర్చుకోవడం మంచిదన్న విషయం గుర్తుంచుకోవాలి.

# ఫర్నిచర్‌పై మరకలు పోవాలంటే..!

ఎంత జాగ్రత్తగా ఉన్నా ఒక్కోసారి ఫర్నిచర్‌పై రకరకాల మరకలు పడుతుంటాయి. అలాగని సరిగా శుభ్రం చేయకపోతే ఫర్నిచర్ కళ తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లోని ఫర్నిచర్‌ను సులభమైన పద్ధతుల్లో శుభ్రం చేసుకోవడమెలాగో తెలుసుకుందాం..!

**టూత్‌పేస్ట్‌తో..**

సాధారణంగా డైనింగ్ టేబుల్ మీద గిన్నెలు, గ్లాసులు పెట్టడం వల్ల వలయాల మాదిరిగా నీటి మరకలు ఏర్పడతాయి. వీటిని తొలగించడానికి టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తే సరిపోతుందట. కొద్దిగా టూత్‌పేస్టుని తీసుకుని దానిని నీటితో పలుచగా అయ్యేలా కలపాలి. దీనిని మరకపై రాసి కొన్ని నిమిషాల తర్వాత మెత్తని వస్త్రంతో తుడిచేయాలి. ఈ చిట్కాని ఉపయోగించి కేవలం డైనింగ్ టేబుల్ పైనే కాదు.. కిటికీలు, తలుపులపై పడిన నీటిచుక్కల మరకల్ని కూడా వదిలించేయచ్చంటున్నారు నిపుణులు.

**ఫర్నిచర్ వ్యాక్స్‌తో..**

సాధారణంగా ఫర్నిచర్‌పై ఏర్పడే మరకలు నీటి వల్లే ఏర్పడతాయి. కాబట్టి వాటిని తొలగించడానికి ఫర్నిచర్ వ్యాక్స్‌ని ఉపయోగించవచ్చు. కొద్దిగా ఫర్నిచర్ వ్యాక్స్‌ని తీసుకొని మరకపై రాసి మెత్తని వస్త్రంతో తుడిచేయడం వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

**లిక్విడ్ బ్లీచ్‌తో..**

చెక్కతో చేసిన ఫర్నిచర్‌పై ఏర్పడిన మరకను లిక్విడ్ బ్లీచ్‌తో తొలగించవచ్చు. ఇందుకోసం టూత్‌బ్రష్‌ను లిక్విడ్ బ్లీచ్‌లో ముంచి మరకపై సున్నితంగా రుద్దాలి. కొన్ని నిమిషాల తర్వాత మెత్తటి పొడి వస్త్రంతో తుడిచేస్తే మరక పోతుందట.

**ఇలా కూడా..!**

* అరచెంచా వెనిగర్‌ని ఒక కప్పు చల్లటి నీటిలో కలపాలి. ఈ మిశ్రమంలో శుభ్రమైన వస్త్రాన్ని ముంచి మరకపై తుడవాలి.
* గోరువెచ్చని నీటిలో సబ్బు కలిపి తుడిచినా మరక చాలావరకు పోతుందట.
* కొద్దిమొత్తంలో ఉప్పు తీసుకొని ఆలివ్ ఆయిల్‌తో ముద్దలా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మరకపై రాసి కొంత సమయం తర్వాత తుడిచేయాలి.
* కొద్దిగా పెట్రోలియం జెల్లీని మరకపై రాసి మరుసటి రోజు వస్త్రంతో తుడిస్తే మరక వదిలిపోతుందని చెబుతున్నారు నిపుణులు.





# ఆరోగ్యానికి నిమ్మ

**వంటింట్లో అందుబాటులో ఉండే నిమ్మకాయంటే చాలామందికి చిన్న చూపే. కానీ, ఇందులో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా దీనిలోని విటమిన్ సి వ్యాధినిరోధకశక్తిని పెంచుతుంది. జలుబు, దగ్గు వంటి వాటిని రాకుండా అడ్డుకుంటుంది. ఇందులోని పాలీఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు కణాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. నరాల ఆరోగ్యానికి అవసరమైన పొటాషియం పుష్కలంగా వీటి నుంచి లభిస్తుంది. శరీరం ఇనుముని గ్రహించుకోవడానికి సాయపడుతుంది.**

# 1104, 327 యూనియన్‌ల నుండి తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘంలో సభ్యుల చేరిక : డిస్కం కార్యదర్శి బి. వి. రవీంద్ర

జగ్గంపేట, జనవరి 01(భారత శక్తి): తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం (రిజి.నెం.బి-1245) ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం సత్య దేవా కళావేదిక, బాలాజీ నగర్, జగ్గంపేటలో కోనా నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జగ్గంపేట డివిజన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నారు.

* **కొత్తగా ఎన్నికైన డివిజన్ కార్యవర్గం:**
* డివిజన్ గౌరవ అధ్యక్షుడు: డి. రామకృష్ణ
* డివిజన్ అధ్యక్షుడు: డి. శివప్రసాద్
* డివిజన్ కార్యదర్శి: టి. రామకృష్ణ
* డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు: బి. వెంకటరమణ
* డివిజన్ అదనపు కార్యదర్శి: సి హెచ్. లక్ష్మణ్
* కోశాధికారి: కె. వీరబ్రహ్మం

సమావేశంలో ముఖ్య అతిథిగా ఈపిడిసిఎల్ డిస్కం కార్యదర్శి బి. వి. రవీంద్ర, కాకినాడ జిల్లా అధ్యక్షుడు ఎం. గణేష్, కాకినాడ జిల్లా కార్యదర్శి ఆర్. సత్యన్నారాయణ, కోనసీమ అంబేద్కర్ జిల్లా అధ్యక్షుడు భారతి వెంకటేశ్వర్లు, కోనసీమ జిల్లా అడ్వైజర్ వై. సత్యన్నారాయణతో పాటు వివిధ డివిజన్‌ల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1104 మరియు 327 యూనియన్‌ల నుండి సుమారు వందమంది సభ్యులు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘంలో చేరారు. సభ్యుల చేరికతో సంఘం మరింత బలోపేతమైందని నాయకులు పేర్కొన్నారు. చేరిన ఉద్యోగులకు సంఘ కాలనిపై నమ్మకం పెరగడం, ఉద్యోగుల హక్కులు మరియు సంక్షేమానికి ఇది సూచికగా భావిస్తున్నామని అన్నారు. కొత్త డివిజన్ కార్యవర్గానికి నాయకులు, అధికారులు, సభ్యులు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమష్టిగా పనిచేయాలని సూచించారు.




## భైంసా ప్రయాణ ప్రాంగణంలో నూతన సంవత్సర సందడి

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 1 (భారత శక్తి):భైంసా ప్రయాణ ప్రాంగణంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు రంగురంగుల అలంకరణలతో ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచాయి. భైంసా బస్సు స్టేషన్‌లోని టీఎస్ఆర్టీసీ బస్సు కంట్రోలర్ కార్యాలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన సంవత్సర శుభాకాంక్షల అలంకరణలు ప్రయాణికుల దృష్టిని ఆకర్షించాయి. డిపో మేనేజర్ జి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో, సిబ్బంది సమిష్టి కృషితో ఈ వినూత్న ఏర్పాట్లు చేశారు. పూలు, రంగులతో ఆకర్షణీయంగా రూపొందించిన నూతన సంవత్సర శుభాకాంక్షల సందేశాలు ఎప్పుడూ లేనివిధంగా ప్రత్యేకంగా ఉండటంతో ప్రయాణికులు ఉత్సాహంగా స్పందించారు. బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు అలంకరణలను తిలకిస్తూ సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు కూడా ఈ ప్రత్యేక ఏర్పాట్లను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రయాణికులకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు డిపో మేనేజర్ జి. హరిప్రసాద్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు భైంసా ప్రయాణ ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్స్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) జనవరి 01: జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా తేదీ 01012026 నాడు జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూల్స్ లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. రహదారి నియమాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, ఉపయోగం గురించి వివరించడం, రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.





## క్యాన్సర్ బాధితులకు అండగా జగ్గారెడ్డి

* **క్యాన్సర్ పేషెంట్లకు రెండు లక్షల చొప్పన ఆరుగురికి ఆర్థిక సాయం**
* **గుట్కా తినకండి, సిగరెట్ తాగకండి.. క్యాన్సర్ బారిన పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయకండి**
* **ప్రజలకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పిలుపు**

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 01: సంగారెడ్డి నియోజకవర్గంలో క్యాన్సర్ బారిన పడిన నిరుపేదలకు జగ్గారెడ్డి తన సహాయాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో క్యాన్సర్ బారిన పడ్డ వ్యక్తులకు చికిత్స కోసం లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం తెల్సిందే. తాజాగా క్యాన్సర్ తో బాధ పడుతున్న మరో ఆరుగురికి జగ్గారెడ్డి రెండు లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా గుట్కా నమలడం కారణంగా అనారోగ్యం భారిన పడ్డ క్యాన్సర్ పేషంట్ పట్ల కాస్త ఆగ్రహం వ్యక్తంచేశారు.గుట్కా, సిగరెట్ తాగడం వంటి దురలవాట్ల కారణంగా క్యాన్సర్ బారిన పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. దురలవాట్ల కు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలని ప్రజలను కోరారు.

## టీటీడీ కొత్త ప్రయోగం సక్సెస్.. క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షణకు స్వస్తి

* **వైకుంఠ ఏకాదశికి టీటీడీ ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ వినియోగం**
* **గంటల్లోనే శ్రీవారి దర్శనం.. భక్తులకు తప్పిన సుదీర్ఘ నిరీక్షణ**
* **వైకుంఠ ద్వాదశి సందర్భంగా తిరుమల పుష్కరిణిలో చక్రస్నానం**



తిరుపతి జిల్లా ప్రతినిధి, జనవరి 1(భారత శక్తి) : కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తుల గంటల తరబడి నిరీక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధునిక టెక్నాలజీతో చెక్ పెట్టింది. ఇటీవల వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రికార్డు స్థాయిలో భక్తులు తరలివచ్చినా, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత కమాండ్ కంట్రోల్ సెంటర్ (ICCC), స్లాటెడ్ దర్శన విధానంతో గంటల వ్యవధిలోనే శ్రీవారి దర్శనం కల్పించి ప్రశంసలు అందుకుంటోంది. ఈ కొత్త విధానం విజయవంతం కావడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో తిరుమలకు భక్తులు పోటెత్తారు. తొలిరోజే ఏకంగా 67,000 మంది స్వామివారిని దర్శించుకున్నారు. అయినా ఎక్కడా తోపులాటలు, గంటల తరబడి నిరీక్షణ లేకుండా కేవలం 1.5 నుంచి 4 గంటల్లోనే దర్శనం పూర్తయింది. ఇందుకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ 1లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటరే కారణం. 2025 సెప్టెంబర్‌లో బ్రహ్మోత్సవాల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

**ఎలా పనిచేస్తుందంటే..**

ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు 300కి పైగా సీసీటీవీ కెమెరాలు, 42 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను అనుసంధానించారు. ఈ వ్యవస్థ ఆలయ ప్రాంగణాన్ని 3డీ నమూనా రూపంలో తెరపై చూపిస్తుంది. ఏదైనా ప్రాంతంలో 500 మందికి పైగా భక్తులు గుమికూడితే ఆ ప్రాంతం ఎరుపు రంగులోకి మారి అధికారులను అప్రమత్తం చేస్తుంది. 500లోపు భక్తులు ఉంటే పచ్చ రంగులో, క్యూలైన్లు సాఫీగా సాగుతుంటే పసుపు రంగులో కనిపిస్తుంది. దీంతో రద్దీ పెరిగే ప్రాంతాలను ముందే గుర్తించి, సిబ్బందిని అక్కడికి పంపించి క్యూలైన్లను వేగంగా ముందుకు కదిలేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ టెక్నాలజీ, ముందుగా బుక్ చేసుకున్న టైమ్ స్లాట్ విధానం కలసి రావడంతో వైకుంఠ ఏకాదశి దర్శనాలు విజయవంతంగా పూర్తయ్యాయని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. భక్తుల నుంచి మంచి స్పందన వస్తున్న నేపథ్యంలో, జనవరి 2 నుంచి సర్వదర్శనం భక్తులకు కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని, భవిష్యత్తులో లడ్డూ కౌంటర్ల వద్ద రద్దీని నియంత్రించేందుకు కూడా ఈ టెక్నాలజీని విస్తరించాలని టీటీడీ యోచిస్తోంది.

*** తిరుమలలో వైభవంగా చక్రస్నానం**

తిరుమల పుణ్యక్షేత్రంలో వైకుంఠ ద్వాదశి పర్వదినం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం వైభవంగా జరిగింది. బుధవారం తెల్లవారుజామున ఈ పవిత్ర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. దీనిని "పుష్కరిణి తీర్థ ముక్కోటి" అని కూడా పిలుస్తారు. ఈ సందర్భంగా, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను ఆలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య చక్రత్తాళ్వార్‌కు పవిత్ర స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 1(భారత శక్తి):జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు, నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు నోటు పుస్తకాలు, పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించారు. మిఠాయిలు తినిపించి, కేకులు కట్ చేశారు. పలు శాఖల, ఉద్యోగ సంఘాలకు చెందిన డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులకు ఉద్యోగులకు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.గత సంవత్సరం ఉద్యోగులందరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, జిల్లా ప్రగతిలో కీలక ప్రాత్ర పోషించారని తెలిపారు. ఈ ఏడాదిలో కూడా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లాను అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంచాలని పేర్కొన్నారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తో పాటు, రెవెన్యూ, పంచాయతీ, జిల్లా పరిషత్, విద్య, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ, ఖజానా, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ప్రణాళిక, పౌర సరఫరాల, యువజన క్రీడల, భూ కొలతల శాఖల అధికారులు, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తహసిల్దార్ లు, ఎంపిడివోలు, ఇతర అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలెంల గ్రామాన్ని మోడ్రన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి

* **నూతన సంవత్సరం బాలెంలలో స్వచ్ఛ భారత్ ఏర్పాటు చేయడం అభినందనీయం**
* **తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



సూర్యాపేట (భారత శక్తి జిల్లా ప్రతినిధి) జనవరి 1:బాలెంల గ్రామాన్ని మోడ్రన్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బాలెంల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. సూర్యాపేట మండలంలోని బాలెంల గ్రామంలో సర్పంచ్ గాలి మమత నగేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పరిశుభ్రత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ గా ప్రమాణం స్వీకారం చేసిన మరుక్షణమే గాలి మమత నగేష్ పారిశుధ్యం, స్వచ్ఛత, వీధిలైట్ల ఏర్పాటులపైనే నా తొలి సంతకం చేస్తున్నట్టు తెలియజేయడం అందరికి తెలిసిన విషయమే.. దానిలో భాగంగానే దాతల సహకారంతో నిన్న బాలెంల స్టేజ్ నుండి ప్రైమరీ స్కూల్ వరకు వీధిలైట్స్ ఏర్పాటు చేశారు. అలాగే నేడు నూతన సంవత్సరంను పురస్కరించుకొని గ్రామంలో గల స్వచ్ఛత, పారిశుధ్యం సమస్యలను రూపుమాపడానికి ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో బాలెంలను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన అన్ని సహాయసహకారాలు అందిస్తానని, ప్రజల్లో పారిశుధ్యం, స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించి వీధి వీధికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయించడానికి, అలాగే కోతుల సమస్యలను లేకుండా చేయడానికి, పాఠశాలలో 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులను నేను, మా అన్నయ్య పటేల్ శ్రీధర్ రెడ్డి స్వంత నిధుల నుండి భరిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, సర్పంచ్, వార్డ్ మెంబర్లకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో పటేల్ శ్రీధర్ రెడ్డి, బాలెంల గ్రామ కార్యదర్శి రాజు, డా. రామ్మూర్తి యాదవ్, గట్టు శ్రీనివాస్, షఫీ అలీ, భైరబోయిన శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, యాట ఉపేందర్, మారపల్లి ప్రభాకర్, పటేల్ నర్సింహా రెడ్డి, గాలి నగేష్, మామిడి జంపయ్య, మామిడి తిరుమలయ్య, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆపరేషన్ సిందూర్ తో డీఆర్డీవో ఆయుధాల సత్తా ఏంటో అందరికీ తెలిసింది

ఢిల్లీ, జనవరి 01 (భారత శక్తి): రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) 68వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సంస్థ సేవలను కొనియాడారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సమయంలో డీఆర్డీవో అభివృద్ధి చేసిన ఆయుధ వ్యవస్థలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయని, మన దేశీయ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి తెలిసిందని అన్నారు. ఇది సంస్థ నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. గురువారం ఢిల్లీలోని డీఆర్డీవో ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన 'సుదర్శన చక్ర' రూపకల్పనలో డీఆర్డీవో కీలక పాత్ర పోషించనుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కింద దేశంలోని కీలక సంస్థాపనలకు పూర్తిస్థాయి వైమానిక రక్షణ కల్పించే బాధ్యతను డీఆర్డీవోకు అప్పగించినట్లు తెలిపారు. ఆధునిక యుద్ధంలో ఎయిర్ డిఫెన్స్ ప్రాముఖ్యతను ఆపరేషన్ సిందూర్ సమయంలో చూశామని, ఈ లక్ష్యాన్ని డీఆర్డీవో త్వరగా సాధిస్తుందని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, సాయుధ బలగాలకు అత్యాధునిక సాంకేతికతను అందించడంలో డీఆర్డీవో చేస్తున్న కృషి అమోఘమని అన్నారు. డీఆర్డీవో శాస్త్రవేత్తల అచంచలమైన నిబద్ధత, శాస్త్రీయ నైపుణ్యం దేశ రక్షణ సన్నద్ధతకు మూలస్తంభాలని పేర్కొన్నారు. ప్రైవేట్ రంగం, విద్యాసంస్థలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడం ద్వారా దేశంలో ఒక బలమైన రక్షణ పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతోందని అభినందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆవిష్కరణలపై దృష్టి సారిస్తూ, ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని మరింత పెంచే మార్గాలను అన్వేషించాలని ఆయన సూచించారు. నిరంతరం నేర్చుకుంటూ, భవిష్యత్ టెక్నాలజీలకు అనుగుణంగా సన్నద్ధంగా ఉండాలని డీఆర్డీవో శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు.

## 2025లో పెరిగిన తిరుమల శ్రీవారి లడ్డూల అమ్మకం

తిరుమల, జనవరి 01 (భారత శక్తి): తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాల్లో 2025వ సంవత్సరం సరికొత్త రికార్డును నెలకొల్పింది. 2025లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) మొత్తం 13.52 కోట్ల లడ్డూలను భక్తులకు విక్రయించింది. 2024లో విక్రయించిన 12.15 కోట్ల లడ్డూలతో పోలిస్తే ఇది సుమారు 1.37 కోట్లు అధికం కావడం విశేషం. 2025లో లడ్డూల అమ్మకాల్లో దాదాపు పది శాతం వృద్ధి నమోదైంది. అంతేకాకుండా, డిసెంబర్ 27వ తేదీన ఒక్కరోజే ఏకంగా 5.13 లక్షల లడ్డూలు విక్రయించి టీటీడీ మరో రికార్డు సృష్టించింది. ఏడాది పొడవునా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడం, ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనం వంటి ప్రత్యేక పర్వదినాలు, బ్రహ్మోత్సవాలు, సెలవు రోజుల్లో భక్తులు భారీగా తరలిరావడమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల్లో ఉన్న అచంచల విశ్వాసం, పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా టీటీడీ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 3.5 లక్షల నుంచి 4 లక్షలకు పెంచడం వంటి చర్యలు కూడా అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి. గతేడాది జులై నెలలో ఏకంగా రూ.62.2 కోట్ల విలువైన లడ్డూలు అమ్ముడవడం కూడా ఈ ఏడాది రికార్డులో కీలక పాత్ర పోషించింది.

## మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే వీళ్లిద్దరినీ రాళ్లతో కొట్టి చంపుతారు

హైదరాబాద్, జనవరి 01 (భారత శక్తి): తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

*** కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపం**

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు.

**రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామా**

వరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

*** గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులు వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు. జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి

బంగ్లాదేశ్, జనవరి 01 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు. ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు. "మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు. "ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

## 2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

అమరావతి, జనవరి 01 (భారత శక్తి): 2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి. రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు. పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక

## తెలంగాణలో రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు

తెలంగాణ, జనవరి 01 (భారత శక్తి): నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మద్యం విక్రయాలు భారీగా నమోదయ్యాయి. డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో కలిపి మూడు రోజుల్లోనే సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన మద్యం అమ్ముడైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ మూడు రోజుల్లో 8.30 లక్షల కేసుల లిక్కర్, 7.78 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగాయని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఆరు రోజుల్లో మొత్తం రూ.1,350 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబర్ 30న రికార్డు స్థాయిలో రూ.520 కోట్ల అమ్మకాలు జరగగా, 31న రూ.370 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. తెలంగాణలో డిసెంబర్ మొదటి పదిహేను రోజుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల కారణంగా కూడా మద్యం విక్రయాలు అధికంగా జరిగాయి. డిసెంబర్ నెలలో నూతన సంవత్సర వేడుకలతో పాటు పంచాయతీ ఎన్నికలు కూడా ఉండటంతో 2024 డిసెంబర్‌తో పోలిస్తే మద్యం విక్రయాలు రూ.1,349 కోట్లు అధికంగా జరిగాయి.

## ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు హాజరైన బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి




ఎల్బీనగర్, జనవరి 01 (భారత శక్తి): గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పి&టి కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 2026 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సీనియర్ సిటిజన్స్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్స్ పాత్ర ఎంతో కీలకమని, వారి అనుభవం, మార్గదర్శకత్వం యువతకు ఆదర్శమని అన్నారు. పి&టి కాలనీ అభివృద్ధికి, ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి&టి కాలనీ అధ్యక్షులు అశోక్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సంఘ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానికులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హైదరాబాద్‌లో ప్రశాంతంగా 2026 వేడుకలు

హైదరాబాద్, జనవరి 01 (భారత శక్తి): భాగ్యనగరం 2026 నూతన సంవత్సరానికి ప్రశాంతంగా, సురక్షితంగా స్వాగతం పలికింది. కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలో ఎలాంటి పెద్ద ప్రమాదాలు గానీ, డ్రంకెన్ డ్రైవ్ ఘటనలు గానీ నమోదు కాకపోవడం విశేషం. పోలీసుల పటిష్ఠమైన చర్యలు, ప్రజల్లో పెరిగిన అవగాహన, వారి సహకారంతోనే ఇది సాధ్యమైందని నగర అధికారులు ప్రకటించారు. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు డిసెంబర్ 24, 2025 నుంచే ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా న్యూ ఇయర్ ఈవ్ రోజున నగరం మొత్తంలో 100కు పైగా ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అతివేగం, ర్యాష్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానం అవలంబించారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు చేపట్టారు. సైబరాబాద్ వంటి ప్రాంతాల్లో రద్దీని తగ్గించి, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించేందుకు ఉచిత షటిల్ సర్వీసులను కూడా నడిపారు. నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని పబ్‌లు, హోటళ్లు, క్యాబ్, ఆటో డ్రైవర్లకు ముందుగానే హెచ్చరికలు జారీ చేశారు. ఈ ఏర్పాట్లు అద్భుతమైన ఫలితాలనిచ్చాయని జనవరి 1న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ తెలిపారు. "పోలీసుల కఠిన నిఘా, సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు, ప్రజల మద్దతు వల్లే ఒక్క దుర్ఘటన కూడా జరగలేదు," అని ఆయన అన్నారు. ఇది అందరి సహకారం వల్లే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

# ప్రశ్నార్థకంగా మిగిలిపోయిన నానుడి వైద్యో నారాయణో హరి

- ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలది..
- ప్రభుత్వ వైద్యానికి రోగం వచ్చింది.. దీనికి చికిత్స ఉందా..?
- దేవాలయాల్లాంటి ప్రభుత్వాసుపత్రులు నరకకూపాలుగా మారిపోయాయి..
- గవర్నమెంట్ ఆసుపత్రి అంటేనే జంకుతున్న సామాన్యులు..
- ఏ జబ్బుకు ఏ చికిత్స చేస్తారో తెలియని దుర్భర పరిస్థితులు..
- పైగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో లంచాల హోరు..
- ఉచిత వైద్యం అనే పదం కాలగర్భంలో కలిసిపోయింది..
- శిథిలావస్థకు చేసుకున్న ఆసుపత్రులు.. పనికిరాని వైద్య పరికరాలు..
- కార్పొరేట్ వైద్యానికి కొమ్ము కాస్తున్న ప్రభుత్వ పెద్దలు..
- ప్రభుత్వ డాక్టర్లకు లక్షల్లో జీతాలు.. ప్రజలకేమో కుచ్చు టోపీలు..
- ప్రైవేట్ ఆసుపత్రులు నడుపుకుంటూ కోట్లు గడిస్తున్న ప్రభుత్వ వైద్యులు..
- వైద్యారోగ్య శాఖ అసలు పని చేస్తోందా..? అన్నది అనుమానమే..
- అక్రమ నియామకాలు, అక్రమ బదిలీలు ఈ శాఖను నిర్వీర్యం చేస్తున్నాయి..
- అధికారులు, ప్రభుత్వ పెద్దలు గవర్నమెంట్ ఆసుపత్రుల్లోనే చికిత్స చేయించుకోవాలి..
- అనారోగ్యం పాలైన ప్రభుత్వ వైద్యంపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న స్పెషల్ స్టోరీ..

**( స్పెషల్ కరస్పాండెంట్ )**

**హైదరాబాద్, జనవరి 01 ( భారత శక్తి ) :** ప్రాణాలను కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యం, తెలంగాణాలో నేడు తానే చికిత్స కోరే స్థితికి చేరింది. ఆసుపత్రులు దేవాలయాలై ఉండాల్సిన చోట, నిర్లక్ష్యం, అవినీతి, అవ్యవస్థల కట్టడిలేని గోదాములుగా మారుతున్న దృశ్యం మన కళ్లముందే కదులుతోంది..

దేవుడితో సమానం అన్న వైద్యుడు... విలువలు కోల్పోతున్న దుర్భర పరిస్థితి ఇప్పుడు రాజ్యం ఏలుతోంది.. ఒకప్పుడు ప్రభుత్వ వైద్యుడు అంటే పేదల పాలిట దేవుడు. ఉచిత వైద్యం, నిజాయితీ సేవ, మానవత్వం.. ఇవే ప్రభుత్వ ఆసుపత్రుల గుర్తింపు. కానీ నేడు అదే వ్యవస్థలో వైద్యుల కొరత, నర్సులపై అధిక భారం, పరికరాల లేమి, మందుల కొరత, మౌలిక వసతులు శిథిలావస్థకు చేరుకున్నాయి.. దీంతో వైద్యో నారాయణో హరి అన్న మాటను వ్యంగ్యంగా మారుస్తున్నాయి.

భవనాలు ఉన్నాయ్...వైద్యం లేదు.. తెలంగాణలో కోట్ల రూపాయలతో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు ఉన్నా ఐ సి యూలు పనిచేయవు.. స్కానింగ్ మెషీన్లు మూలకు పడేశారు.. ల్యాబ్ రిపోర్ట్ కోసం రోజుల తరబడి







ఎదురు చూడాల్సిన అగత్యం ఏర్పడింది.. రిఫరల్ పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులకు దోచిపెడుతున్నారు..

*** ఇది అభివృద్ధి కాదు... ప్రజల ప్రాణాలతో ఆట :**

పథకాలు పోస్టర్లలో... బాధలు వార్డుల్లో మిగిలిపోతున్నాయి.. ప్రభుత్వం గొప్పగా ప్రకటించే ఆరోగ్య పథకాలు కాగితాల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. గ్రౌండ్ లెవెల్‌లో మాత్రం దుర్భర పరిస్థితులు కనిపిస్తున్నాయి.. ఆరోగ్యశ్రీ కార్డుతోనూ బయట ఖర్చులు తప్పడం లేదు..

ప్రభుత్వ ఆసుపత్రిలో బెడ్ దొరకక ప్రైవేట్ వైద్యం కోసం పరుగులు పెట్టాల్సి వస్తోంది.. పేద కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి..

*** ఇదేనా సంక్షేమ రాజ్యం? :**

ఇది పూర్తిగా వైద్యుల తప్పు అని చెప్పలేము.. అసలు వ్యవస్థకే పెద్ద రోగం వచ్చింది.. ఇక్కడ బాధ్యత అంతా వైద్యులపై వేయడం కూడా అన్యాయం. ఒక డాక్టర్‌పై వందల మంది రోగులు ఆధారపడుతున్నారు.. 24 గంటల డ్యూటీలు, వారికి సరైన భద్రత లేకపోవడం, రాజకీయ జోక్యం, అధికారుల నిర్లక్ష్యం, అవినీతి, ఇవన్నీ కలసి వైద్యుడినే ఒక బాధితుడిగా మార్చుతున్నాయి.

**ప్రాణాల విలువ శూన్యం? :**

ఆక్సిజన్ లేక పెరుగుతున్న మృతులు.. ప్రసవ సమయంలో తల్లి, శిశు మరణాలు, ఎమర్జెన్సీలో అంబులెన్స్ ఆలస్యం కావడం..

ఇవి వార్తలుగా మాత్రమే మిగులుతున్నాయి. మరి దీనికి బాధ్యులెవరు? జవాబుదారీతనం ఎక్కడ? ఇకనైనా ప్రభుత్వం మేల్కొనకపోతే... ప్రజలే మేల్కొంటారు.. నిజానికి వైద్యం వ్యాపారం కాదు అది మౌలిక హక్కు. ప్రభుత్వం ఇప్పటికైనా వైద్య నియామకాలు పూర్తి చేయాలి..







ఆసుపత్రులకు నిధులు నిజంగా చేరేలా చూడాలి.. అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి.. లేకపోతే "వైద్యో నారాయణో హరి" అన్న మాట చరిత్ర పుస్తకాల్లో మాత్రమే మిగిలిపోయే నానుడిగా మారిపోతుంది. ప్రజల ప్రాణాలే లక్ష్యమా? లేదా గణాంకాలు, ప్రచారమే ప్రభుత్వ వైద్యానికి పరమార్థమా? ఒక్కసారి ఆలోచించాలి..

## పోలీసు సేవా పతకానికి ఎస్ఐ రాములు నాయక్ ఎంపిక

ఎల్బీనగర్, జనవరి 01 (భారత శక్తి): తెలంగాణ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా ప్రకటించిన పురస్కారాలలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు)లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కేతావత్ రాములు నాయక్ ఎంపికయ్యారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో కొన్నేండ్లుగా చేస్తున్న విశేష కృషికి ప్రభుత్వం పోలీసు సేవా పతకంతో సత్కరించింది. సేవా పతకం రావడం పట్ల యూనిట్ బృందం హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాములు నాయక్ మాట్లాడుతూ, నాకు



అవార్డు రావడం మరిచిపోలేని అనుభూతిని మిగిల్చిందన్నారు. మా యూనిట్ సభ్యులందరికి గర్వకారణమన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- సీఎం ఎ.రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, జనవరి 01 (భారత శక్తి): జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన దృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలోసీఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందర్భంలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ సీఎంని కోరగా, ఆయనపై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప



ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె.శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం.వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.


*** సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## అంకితభావంతో పనిచేయాలి

**: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

సంగారెడ్డి భారత శక్తి ప్రతినిధి జనవరి 01: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను జిల్లా అధికారులు రెవెన్యూ అధికారులు వివిధ శాఖల ఉద్యోగులుసిబ్బందిఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ ఆరోగ్యం ఆనందం విజయాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ఉద్యోగులు సమన్వయంతో బాధ్యతాయుతంగా అంకితభావంతోపనిచేయాలన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లక్ష్యాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగాపనిచేయాలన్నారు.అనంతరం సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు జిల్లా కలెక్టర్‌ను కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు అందజేసి క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని జీవితంలో మంచి స్థానంలో నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి వసతి గృహ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గెజిటెడ్ అధికారుల సంఘం ఆర్ఆర్ జిల్లా 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

రంగారెడ్డి జిల్లా, జనవరి 01(భారత శక్తి) : తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గురువారం కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ సి.నారాయణ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది, అనంతరం జిల్లా కలెక్టర్ చేత తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం రంగారెడ్డి జిల్లా వాల్ & టేబుల్ క్యాలెండర్ 2026 ను ఆవిష్కరింప చేయడం జరిగింది. అనంతరం కే.చంద్రా రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. శ్రీనివాస్, అదనపు కలెక్టర్ (ఎల్బి) మరియు శ్రీమతి సంగీత, జిల్లా రెవెన్యూ అధికారులను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.రామారావు కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను, అదనపు




కలెక్టర్లను మరియు జిల్లా రెవిన్యూ అధికారిని కలిసి టీజీఓస్ సెంట్రల్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ పదవీ విరమణ అభినందనోత్సవానికి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతనకంటి వెంకట్,శాంతిశ్రీ, అలివేలు, అనిత, నాగేశ్వరావు, రాకేష్,బాలేశ్వరి, జ్యోత్స్న, మాసూద్ అలీ, శాంతిరేఖ, మధుశ్రీ, కవిత, నాగు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.